విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

మంగళవారం 12 డిసెంబర్ 2023 8పేజీలు

అర్హులైన జూనియర్ న్యాయవాదులు

లా నేస్తం సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి: అర్హులైన జూనియర్ న్యాయవాదులు వైయస్సార్ లా నేస్తం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి సూచించారు.గౌరవ రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 2023 24 విద్యా సంవత్సరానికి రెండో విడతగా వైయస్సార్ లా నేస్తం లబ్ధిదారులకు తాడేపల్లి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి వర్చువల్ విధానంలో బ్యాంకు ఖాతాలకు జమ చేసే కార్యక్రమాన్ని నిర్వహిం చగా తిరుపతి జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ లబ్ధిదారులు అధికారులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైయస్సార్ లా నేస్తం కొత్తగా లా గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన యువ లాయర్లకు వృత్తిలో నిలదొక్కుకునే మూడేళ్ల పాటు ఒక్కొక్కరికి సంవత్సరానికి రూ 60, 000వంతున అందిస్తున్న విషయం తెలిసేం దేనన్నారు. నేడు ఈ ఏడాదికి సంబంధించి రెండవ విడతగా జిల్లాలోని లబ్ధిదారులకు రూ. 50 లక్షల 30 వేలు మంజూర అయిందని , మంజూరైన మెగా చెక్కును లబ్ధిదారులకు అందిం చారు. 2023 జూలై మాసంలో 171 మంది జూనియర్ లాయర్లకు, ఆగస్టు - 170, సెప్టెంబర్- 170 , అక్టోబర్- 173, నవంబర్- 166, డిసెంబర్- 156 మందికి ఒక్కొక్కరికి నెలకు రూ.5000 /- వంతున ఆరు నెలలకు రూపాయలు 50 లక్షల 30 వేలు లబ్ధి చేకూరింది.

స్పందన సమస్యలన్నీ పరిష్కారం కావల్సిందే: కమిషనర్

వార్త 8లో

తుఫాను, కరువు నష్టాలను

జాతీయ విపత్తుగా ప్రకటించాలి

---- అఖిలపక్ష నాయకులు డిమాండ్ ----

విశాలాంధ్ర - తిరుపతి: రాష్ట్రంలో తుఫాను, కరువు నష్టాలను జాతీయ విపత్తుగా ప్రకటిం చాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం బైరాగి పట్టెడ సిపిఐ కార్యాలయంలో అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు, ఆర్‌పిఐ రాష్ట్ర అధ్యక్షులు అంజయ్య, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు జై చంద్ర, రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి ఆర్ వెంకయ్య,జనసేన పార్టీ తిరుపతి అసెంబ్లీ ఇన్చార్జ్ కిరణ్ రాయల్, టిడిపి నాయకులు కార్పొరేటర్ ఆర్సి మునికృష్ణ

2లో

ఈఏడాది ఒక్కరికీ వర్తించలేదు

రూ.25లక్షల లబ్ధిని కోల్పోయారు

20 వేల మంది విద్యార్థులకు నష్టం

పది విద్యార్థులకు ఫీజు రాయితీ లేనట్టే...!

2లో

సారూ...! సర్వేయరును నియమించండి

రెండు మాసాలుగా కుర్చీ ఖాళీ

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలానికి మండల సర్వేయ రును నియమించాలని ప్రజలు కోరుతున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం పారి శ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందు తోంది. ఇందులో తొట్టంబేడు మండలం ఎంతో కీలకమైంది. ఇంత ముఖ్యమైన మండలంలో రెండు మాసాలుగా మండల సర్వేయరు లేక పోవడంతో రైతులు ఎంతో ఇబ్బంది పడుతున్నారు. తొట్టంబేడు మండల సర్వేయరుగా పని చేస్తున్న మోహన్‌కృష్ణ రెండు

2లో

జీ"డీ" నెల్లూరులో...

పొత్తు చిత్తేనా...!

- టిడిపి,జనసేన మధ్య కుదరని సయోధ్య
- ఎమ్మెల్యే టికెట్‌పై ఆ ఇద్దరి చూపు - వేర్వేరుగా పార్టీ కార్యక్రమాలు
- అయోమయంలో క్షేత్ర స్థాయి క్యాడర్

విశాలాంధ్ర-వెదురుకుప్పం: తెలుగుదేశం, జనసేన పార్టీల పొత్తులు దాదాపుగా ఖరారయినట్లే. ఆదిశగా ఆయా పార్టీ అధినేతలు ఇప్పటికే కలసి నిర్ణయాలు చేస్తున్న పరిస్థితి.రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వా న్ని సాగనంపాలని ఇప్పటికే ఉమ్మడి గా ప్రణాళికలు సిద్దచేసుకుం టున్న తరుణం. ఉమ్మడిగా కలసిపోటీ చేసేందుకు ఎమ్మెల్యే టికెట్లు ఏపార్టీ కి ఎన్ని,ఏ నియోజకవర్గం లో ఎవరు పోటీ చేయాలని ఇప్పటికే ముమ్మరంగా చర్చలు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో చిత్తూరు జిల్లాలో జిడినెల్లూరు ఎస్సి రిజర్వుడు నియోజక వర్గం. ఇక్కడ రాజకీయం రసవత్తరంగా సాగుతుంది. నియోజకవర్గాల పునర్విభజన అనంతరం 2019 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి గుమ్మడి కుతూహలమ్మ,అలాగే 2014,2019 ఎన్నికల్లో వరుసగా రెండు సార్లు కళత్తూరు నారాయణ స్వామి ఎమ్మెల్యేలు గా విజయం సాధించారు .ప్రస్తుతం ఆయన

2లో

ప్రత్యేక తరగతి హోదా ఉద్యమం భావితరాల కోసమే

------ చలసాని శ్రీనివాస్ వెల్లడి ------

విశాలాంధ్ర - తిరుపతి: విభజించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని నాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీవారి పాదాల సాక్షిగా చేసిన హామీనీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విస్మరించి తెలుగు వారి పట్ల వారికున్న అహంభావాన్ని తెలిపారని, కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తే మొదటి సంతకం ప్రత్యేక హోదాకు సంబంధించిన ఫైల్ పై పెడతారని కాంగ్రెస్ పార్టీ తీర్మానం చేసిందని ప్రత్యేక హోదా సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు చలసాని శ్రీనివాస్ తెలిపారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వామపక్ష పార్టీల నాయకులతో కలిసి చలసాని మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా చలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రత్యేక హోదా ఇవ్వకపోగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావలసిన పరిశ్రమలను గుజరాత్కు తరలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లక్ష యాభై వేల కోట్ల ఖర్చుతో ముంబై నుండి గుజరాత్ కు మోడీ బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు తీసుకుపోలేదా అని ప్రశ్నించారు. 25 మంది ఎంపీలను ఇస్తే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్రంలోని పెద్దల మెడలు వంచి ప్రత్యేక హోదా సాధిస్తానని ప్రకటించి, నేడు అధికారం చేపట్టాక ఢిల్లీ బాద్షాల దగ్గర మెడలు ఉంచేసారని ఎద్దేవా చేశారు. వారి వారి స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర అభివృద్ధిని, తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టవద్దని విజ్ఞప్తి చేశారు. కులం మతం పేరుతో ప్రజలను రెచ్చగొడుతూ విభజించి పాలించే బిజెపి సంస్కృతి నుండి ప్రజలు చైతన్యవంతులుగా ఆలోచించి ప్రత్యేక హోదా ఇచ్చే వారికి పట్టం కట్టాలని సూచించారు. ప్రత్యేక హోదాపై ప్రస్తావించిన వారిని, పోరాడే వారిపై కేసులు బనాయించడం మంచి పద్ధతి కాదన్నారు. చరిత్ర కలిగిన తెలుగువారిని చిన్న చూపు చూస్తూ తెలుగు నేల అభివృద్ధి చెందకుండా నిరోధకులుగా బిజెపి నాయకుల వ్యవహార శైలి ఉందన్నారు. వైసిపి, టిడిపి, జనసేన కేవలం రాజకీయం కోసం పాకులాడుతున్నారే తప్ప, రాష్ట్ర భావితరాల భవిష్యత్తు కోసం ఆలోచించడం లేదన్నారు. పవన్ కళ్యాణ్ ప్రత్యేక హోదా పోరాటానికి బిజెపి విష కౌగిలి నుండి ఇప్పటికైనా ప్రజల పక్షాన నిలబడి

2లో

ఫీజు రాయితీ లేనట్టే...!

విశాలాంధ్ర – బాలాయపల్లి :జిల్లాలో 2024లో మార్చిలో జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న బీసీ, ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు ప్రభుత్వం ప్రకటించిన పరీక్ష ఫీజు రాయితీ ఈఎడాది రాకుండా పోయిం ది. సర్కారు విధించిన నిబంధనలతో ఒక్కరికి కూడా వర్తించకుండా పో యింది. జిల్లాలో సు మారు 13వేల మంది విద్యార్థులు ఫీజు రాయితీకి నోచుకోలేకపోయారు.దశాబ్దాల నాటి నిబంధనలు నేటికీ వర్తింపజేస్తుండటం ఇందుకు కారణమైంది. సుమారు రూ.15లక్షల మేర విద్యార్థులు కోల్పో యారు. జిల్లాలో 20వేల మంది వరకు విద్యార్థులు వచ్చే 2024 మార్చిలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల కు హాజరవుతున్నారు. రెగ్యులర్ మొదటిసారి పరీక్షకు హాజరయ్యే ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు ప్రభుత్వం ఫీజు రాయితీని ప్రకటించింది. ఈ మూ డు వర్గాల విద్యార్థులు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా మినహాయింపు ఇచ్చింది. అయితే ఈ రాయితీ పొందేందుకు విద్యార్థులకు దశాబ్దాల క్రితం నిబంధనలను పెట్టింది. ఈ వర్గాల విద్యా ర్థులకు ఆదాయ ధ్రువీకరణ పత్రాలు ఇచ్చేందుకు రెవెన్యూ అధికారులు నిరాకరిస్తుండటంతో వీరికి పరీక్ష ఫీజు రాయితీ అందని ద్రాక్షలాగే మిగిలింది.

పలు షరతలు....పది విద్యార్దులకు నష్టం :ఆచరణ సాధ్యం కాని నిబంధనలతో విద్యార్థుల కుటుంబాలకు ఆదాయ ధ్రువీకరణ పత్రాలు మంజూరుచేసేందుకు తహసీల్దార్లు ససేమిరా అంటున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన విద్యార్థులు పట్టణ ప్రాంతాల్లో నివసించే వారైతే వార్షిక ఆదాయం రూ.24వేలు, గ్రామీణ ప్రాంతా ల్లోని వారైతే 2.5 ఎకరాల మాగాణి, ఐదు ఎకరా లలోపు మెట్ట భూమి ఉండి రూ.20వేలలోపు వార్షిక ఆదాయం ఉంటేనే పరీక్ష ఫీజు రాయితీ పొందేందుకు అర్హులు. అయితే ఆదాయ పరిమి తికి లోబడి ధ్రువీకరణ పత్రాలు జారీ చేసేందుకు తహసీల్దార్లు ససేమిరా అంటున్నారు.

ఆదాయం పేరుతో ఎగనామం :వార్షిక ఆదాయం పేరుతో పది విద్యర్దులకు పరీక్ష ఫీజు రాయితీ ఎగనామంపెట్టింది.ఆదాయం పత్రాలు కేవలం కూలినాలి చేసుకుని జీవించే వారికే ఏడాదికి లక్షల్లోనే ఆదాయం ఉంటోంది. అసలు పట్టణాల్లో ఏడాదికి రూ.24వేలు, గ్రామాల్లో రూ.20వేలలోపు వార్షిక ఆదాయంతో జీవించడం సాధ్యమేనా? నెలకు కనీసం రూ.10వేలు ఆదాయం కూడా లేకుండా కుటుంబ పోషణ సాధ్యమా? అన్ని విషయాన్ని కూడా పరిగణనలోకి తీసుకోకుండా విద్యాశాఖ అధికా రులు విధించిన నిబంధనలతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ప్రత్యేక తరగతి హెూదా ఉద్యమం భావితరాల కోసమే

(మొదటి పేజీ తరువాయి) రాజకీయాలకు అతీతంగా ప్రత్యేక హెూదా సాధన కోసం కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్ రెడ్డి సైతం ప్రత్యేక హెూదా కోసం కలిసి వస్తానని ప్రకటిం చారన్నారు. ఇందుకు రేవంత్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ప్రత్యేక హెూదా ముగిసిన అధ్యాయం అన్నవారు చరిత్రహీనులుగా మిగిలిపోతారన్నారు. ప్రత్యేక హెూదా కోసం తిరుపతిలోని మునికోటి ప్రాణ త్యాగం చేశారని, ప్రతి ఒక్క ఆంధ్ర పౌరుడు ప్రత్యేక హెూదా కోసం కలిసి రావాలని, ముఖ్యంగా నిరుద్యోగులు వారి ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రత్యేక హెూదా పోరాటానికి మద్దతుగా నిలవాలన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ 2014 లో నరేంద్ర మోడీ స్వయంగా హెూదా ఇస్తామని చెప్పి అధికారం వచ్చిన తర్వాత రాష్ట్రాన్ని నిలువునా మోసం చేసిందన్నారు . బిజెపి హామీకి తొమ్మిదేళ్లు గడిచాయనీ , ప్రజలు ఇప్పటికైనా హెూదా సాధించడం కోసం కలసి కట్టుగా కార్యచరణ తో ముందుకెళ్లాలని అన్నారు. సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు కందారపు మురళి మాట్లాడుతూ ఎందరో బలిదానం చేసి సాధించుకున్న విశాఖ ఉక్కును నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రైవేటు పరం చేయాలని చూస్తోందన్నారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తగిన నిధులు ఇవ్వలేదన్నారు. చివరికి తిరుమల శ్రీవారి ఖజానాకు ఎసురు పెట్టడానికి శ్రీవాణి ట్రస్టు పేరుతో నగదు బదలాయింపు కుయుక్త పనులు చేస్తున్నారని ఆరోపించారు. తెలుగు ప్రజలకు బిజెపి పార్టీ తీరని ద్రోహాన్ని చేసిందని, ప్రత్యేక హెూదా కోసం హెూదా సాధన సమితి పోరాటానికి సిపిఎం పార్టీ మద్దతు ఇస్తోందన్నారు. కాంగ్రెస్ నాయకులు నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక హెూదా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక సంజీవని అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్నత హెూదాలు అనుభవించిన వారు ఉన్నట్టుండి ప్రజాస్వామ్యాన్ని కాపాడుదామని ప్రజల ముందుకు రావడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో ప్రజలకు తెలుసునన్నారు. గతంలో కూడా ఇలానే పోరాటం కోసం ప్రజల ముందుకు వచ్చిన వారు వైసిపి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ప్రభుత్వంలో కీలక నామినేటెడ్ పదవులు పొందారని గుర్తు చేశారు. గడిచిన సంవత్సరాలలో వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో చేసిన అభివృద్ధి ఏమీ లేదని, ప్రశ్నించే గొంతుకులను పోలీసు కేసులతో భయపెడుతున్నారని ఆరోపించారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య మాట్లాడుతూ రానున్నది ఎన్నికల సమయం కాబట్టి ఇటు అధికార పక్షాన్ని, అటు ప్రతిపక్ష పార్టీలు పై ఒత్తిడి పెంచేందుకు ఈ ఉద్యమం మలి దశ ఉద్యమం గా మారుతున్నది తెలిపారు. ప్రత్యేక హెూదా సాధన సమితి పోరాటానికి రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి కోల్పోయిన నిరుద్యోగులు, మేధావులు, మహిళలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రాయలసీమ ఉత్తరాంధ్ర లకు ప్రత్యేక ప్యాకేజి, అమరావతి రాజదాని నిర్మిస్తానని చెప్పి మోడీ ఆంధ్రులను నమ్మించి నట్టేట ముంచారు అని అన్నారు. ఈ సమావేశం లో ఎ ఐ టి యు సి నాయుకులు ఎ పి బాల పాల్గోన్నారు.

సారూ...! సర్వేయరును నియమించండి

(మొదటి పేజీ తరువాయి) నెలల కిందట ఉమ్మడి కడప జిల్లా పరిధిలోని కమలాపురం మండలానికి బదిలీ అయ్యారు. అప్పటి నుంచి తొట్టంబేడులో మండల సర్వేయరు పోస్టు ఖాళీగా ఉంది. ఈ మండలంలో మొత్తం 16 గ్రామ సచివాలయాలు ఉన్నా యి. ఈ అన్ని సచివాలయాలకు సర్వేయర్లు ఉన్నారు. అయితే వీరిని పర్యవేక్షించాల్సిన మండల సర్వేయరు కుర్చీ ఖాళీగా ఉండటంతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. తొట్టంబేడు మండలంలో చాలా కాలంగా భూ సమస్యలు అధికంగా ఉన్నాయి. ఈ సమస్యలు పరిష్కరించాలని రైతులు నిత్యం తహసీల్దారు కార్యాలయం చుట్టూ తిరుగుతుంటారు. అయితే రెండు నెలలుగా మండల సర్వేయరు పోస్టు ఖాళీగా ఉండటంతో భూ సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారాయి. ఉన్నతాధికారులు ఇకనైనా స్పందించి తొట్టంబేడుకు మండల సర్వేయరును నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

పొత్తు చిత్తేనా...!

(మొదటి పేజీ తరువాయి)డిప్యుటీ సీఎంగా కొనసాగుతున్నారు.నూతన నియోజకవర్గం ఏర్పడ్డాక మూడు పర్యాయాలు అప్పటి టిడిపి,తర్వాత జనసేన పార్టీలకు ఓటమి తప్పలేదు.

అసలేం జరుగుతుందంటే..: జిడినెల్లూరు నియోజకవర్గ పరిధిలో వెదురుకుప్పం, గంగాధర నెల్లూరు,పెనుమూరు,కార్వేటినగరం, పాలసముద్రం,శ్రీరంగరాజపురం ఆరు మండలాలు ఉన్నాయి.ఇటీవల తెలుగుదేశం పార్టీ అధిష్టానం జిడినెల్లూరు నియోజకవర్గ ఇంచార్జి బాధ్యతలని కార్వేటినగరం మండలానికి చెందిన ప్రముఖ వైద్యులు థామస్ కు అప్పగించింది. అలాగే జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి నియోజకవర్గం లో ఎక్కడ సమస్య వున్నా అక్కడ ప్రత్యక్షం అయ్యి తనదైన శైలిలో స్పందించే పొన్నా యుంగుండర్ జనసేన నియోజకవర్గ ఇంఛార్జిగా కొనసాగుతున్నారు.అయితే ఈ రెండు పార్టీ అధినేతలు ఒక్కటై అధికార వైఎస్సార్ పార్టీ ఓటమి ద్యేయం గా పొత్తులతో ముందుకు సాగుతున్న నేపథ్యంలో జిడినెల్లూరు నియోజకవర్గం లో నెల రోజుల క్రితం జనసేన,టీడీపీ సంయుక్తంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ ఇద్దరు ఇంఛార్జీలు కలసి పోరాటాలు చేస్తామని ,రానున్న ఎన్నికల్లో పొత్తుల్లో భాగంగా ఎవరికి టికెట్ కేటాయించిన కలసి వైకాపాను ఒడిస్తామని టిడిపి,జనసేన పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నింపారు.అయితే ఆ కార్యక్రమం అనంతరం ఎంజరిగిందో గానీ వేర్వేరుగా పార్టీ కార్యక్రమాలు చేస్తున్నారు.ఆ ఇద్దరు పార్టీల కిందిస్థాయి క్యాడర్ అయోమయం లో పడ్డారు.జనసేన పార్టీ కార్యక్రమాల్లో బాబు ష్యూరిటీ కరపత్రాలు లతో పాటు పవన్ కళ్యాన్ ఆశయాలు ప్రచారం చేస్తున్నారు. టిడిపి శ్రేణులు బాబు ష్యూరిటీ కార్యక్రమాలు చేస్తున్నాయి.ఇటీవల శనివారం నాడు పాలసముద్రం మండలం లో టిడిపి,జనసేన వేర్వేరుగా కార్యక్రమాలు పోటా పోటీ గా నిర్వహించడం నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. ఇదే విషయం పై ఆ పార్టీల క్షేత్ర స్థాయి నాయకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్రస్థాయిలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు,జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పొత్తుల్లో భాగంగా అధికార పార్టీ వైఫల్యాల్ని ప్రజల్లోకి రెండు పార్టీ లు కలిసి సంయుక్తంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో జీడి నెల్లూరు నియోజకవర్గంలో టిడిపి,జనసేన వేర్వేరు కాపురాలు పెట్టడం పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇలాగే కొనసాగితే పొత్తుల్లో భాగంగా ఏపార్టీ కి టికెట్ కేటాయించినా ఆశించిన ఫలితాలు తారుమరుకాక తప్పదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. నియోజకవర్గం ఏర్ప డ్డాక ఇప్పటి వరకు జీడి నెల్లూరు సింహాసనం దక్కించుకోని టిడిపి, జనసేన వర్గ విభేదాలు లేకుండా పటిష్టంగా జనాన్ని మెప్పించగలిగితే విజయం సాధించవచ్చని ఇప్పటికే కొన్ని సర్వేలు నివేదికలు అధి స్టానాలకు అందించినట్లు సమాచారం.ఏది ఏమైనా జీడి నెల్లూరు లో ఆ రెండు పార్టీ ల ఇంఛార్జీలు కలసి పనిచేసి విజయాన్ని సాధించే విదంగా ఆయా పార్టీ అధిష్టానాలు చికిత్స చెయ్యకపోతే నష్టం చవిచూ డకతప్పదని రాజకీయ మేధావులు చెబుతున్నారు.

జాతీయ విపత్తుగా ప్రకటించాలి

(మొదటి పేజీ తరువాయి) మాట్లాడుతూ తుఫాన్ వల్ల తిరుపతి జిల్లాలో అత్యధిక శాతం పోయారని అరకురా పండించిన పంటలన్నీ నీళ్ల పాలు అయ్యాయని, అత్యధిక శాతం సూళ్లూరుపేట, గూడూరు, శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గం లో నష్టం వాటిల్లిందని, సీఎం జగన్మోహన్‌రెడ్డి జిల్లాలో పర్యటించిన ఒక్క రూపాయి కూడా నష్టపోయిన రైతాంగానికి సహాయ సహాయక చర్యలు అందించలేదని వాపోయారు. కేంద్రం నుండి జాతీయ విపత్తు నిధులు అడగలేని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని, కేంద్ర ప్రభుత్వం కూడా తుఫాను నష్టం జరిగిన పట్టినట్లు వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే తుఫానును అదేవిధంగా కొన్ని రాయలసీమ జిల్లాలలో కరువు విలయతాండవం చేస్తుందని జాతీయ విపత్తుగా ప్రకటించి తక్షణమే 10000 వేల కోట్లు సహాయ అందించాలని కోరారు. రాష్ట్రంలో తుఫాను వల్ల రోడ్లు ,కరెంటు స్తంభాలు, ఆస్తి నష్టాలు, ప్రాణ నష్టాలు, కొన్ని ప్రాం తాలలో ఆక్వా రంగాలు కూడా దెబ్బతి న్నాయని రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడి మంత్రు లు, ఎమ్మెల్యేలు, అధికారులతో విచారణ జరిపి తక్షణమే సహాయక చర్యలు అందించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ ఈనెల 14వ తేదీన కలెక్టర్ కార్యాల వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టాలని రౌండ్ టేబుల్ సమావేశంలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.రాధాకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తులసిరాజన్ , రైతు సంఘం నాయకులు బెల్లంకొండ శ్రీనివాస్,నగర కార్యవర్గ సభ్యులు బండి చలపతి, ఎన్ శివ ,కేవైరాజా ,పద్మనాభ రెడ్డి, శ్రీరాములు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నవీన్, ప్రవీణ్ ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, రామచంద్రయ్య, విజయ, ప్రమీల, అల్లాబాషా జనసేన పార్టీ నగర కార్యదర్శి రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈపిఎఫ్ వెంటనే చెల్లించాలి

మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా

విశాలాంధ్ర– తిరుపతి: రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల పర్మినెంట్ చేయాలని ఈపిఎఫ్‌వెంటనే చెల్లించాలని ఉద్యోగ భద్రత కల్పించాలి అని ఈరోజు కార్మికులు ధర్నా కార్యక్రమం నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లూరు జాన్ మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ కార్మికుల గొంతు కోచేస్తున్నాడని ఈపీఎఫ్ బకాయలు ఆయన వచ్చినప్పటి నుంచి ఒక్క రూపాయి కూడా కార్మికుల ఖాతాలోకి బకాయిలు కట్టలేదని కార్మిక మూడు నెలలు పూర్తి అవుతున్న వేతనాలు ఇవ్వకుండా దారుణమని ప్రైవేట్ వర్కర్లు 18 మందికి ఏడు నెలలు పూర్తి అవుతున్న కూడా వేతనాలు ఇవ్వడం లేదని సమ స్యల మీద వారు మాట్లాడారు కార్యక్రమంలో నాయకులు కార్మి కులు, బాలాజీ, నరేష్, రాజేష్, నాగేశ్వరరావు, శ్రీనివా సులు, పెంచలమ్మ, సుభాషిని, మానస, వేణు, ముని చంద్ర, శేఖర్, రామమ్మ, నాగార్జున, శ్రీను, వెంకటేశ్వర్లు, సిం గల్ రాయుడు, తదితరులు పాల్గొన్నారు గొంతు కోచేస్తున్నాడని ఈపీఎఫ్ బకా యలు ఆయన వచ్చినప్పటి నుంచి ఒక్క రూపాయి కూడా కార్మి కుల ఖాతాలోకి బకాయిలు కట్టలేదని కార్మిక మూడు నెలలు పూర్తి అవుతున్న వేతనాలు ఇవ్వకుండా దారుణ మని ప్రైవేట్ వర్కర్లు 18 మందికి ఏడు నెలలు పూర్తి అవుతున్న కూడా వేతనాలు ఇవ్వడం లేదని సమస్యల మీద వారు మాట్లాడారు కార్యక్రమంలో నాయకులు కార్మికులు, బాలాజీ, నరేష్, రాజేష్, నాగేశ్వరరావు, శ్రీనివాసులు, పెంచల మ్మ, సుభాషిని, మానస, వేణు, ముని చంద్ర, శేఖర్, రామమ్మ, నాగార్జున, శ్రీను, వెంకటేశ్వర్లు, సింగల్ రాయుడు, తదితరులు పాల్గొన్నారు

ఇంటి స్థలాలు ఇవ్వండి

విశాలాంధ్ర పుత్తూరు టౌన్ : పుత్తూరు మున్సిపాలిటీ 27వ వార్డుకు చెందిన బొజ్జినత్తం బీసీ వారికి ఇంటి స్థలాలు ఇవ్వాలని, 11-12-2023 తేదీన తిరుపతి కలెక్టర్ వారికి స్పందనలు,అర్జీలు ఇవ్వడం జరిగింది. ఈ విషయమై దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వై.నందయ్య మాట్లాడుతూ బొజ్జినత్తం బీసీ వారికి ఒకే కుటుంబంలో రెండు మూడు కాపురాలు ఉన్నారని,ఇంటి స్థలాలు గురించి అనేకసార్లు అధికారుల ఆర్జీలు సమర్పించుకున్నాము స్థలాలకు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం పదవ పదో ఆదేశాలు జారీ చేస్తే పుత్తూ రు మున్సిపాలిటీ పరిధిలో చెందిన కొంతమంది నిరుపేదలకి ఇంతవరకు ఇంటి స్థలం లేదు దళిత గిరిజన అధ్యక్షులు వై నందయ్య మాట్లాడుతూ అనేకసార్లు పుత్తూరు తాసిల్దార్ కి వినత పత్రం సమర్పించుకున్న ఫలితం శూన్యమైంది తిరుపతి జిల్లా కలెక్టర్ వారికి స్పందన కార్యక్రమంలో అర్జీలు పెట్టుకోవడం జరిగింది ఈ ప్రభుత్వం నిరుపేదల పైన . రెక్క ఆడితే డొక్కా డదు పేదలకు ఇంటి పట్టాలు స్థలాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు కూలీ నాలి పోయి బాడుగలు కట్టలేకపోతున్నామని, ఆయన వాపోయారు. కలెక్టర్ స్పందించి, అర్హులైన వారికి ఇంటి స్థలాలు ఇస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొజ్జినత్తం గ్రామస్తులు, ఒ.శారద,బి.లలిత,కే. లక్ష్మి,ఆర్.శివ తదితరులు పాల్గొన్నారు.



నెఫ్రో ప్లస్ నూతన సూపరిండెంట్‌గా భూపాల్

విశాలాంధ్ర – తిరుపతి : స్విమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నడుస్తున్న నెఫ్రో ప్లస్ యూనిట్ నూతన సూపరింటెండెంట్ గా కె. భూపాల్ బాధ్యతలు స్వీకరించారు. నూతన బాధ్యతలు చేపట్టిన భూపాల్ కు సోమవారం శ్రీ వెంకటే శ్వర ఏపీ స్టేట్ కిడ్నీ పేషెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె. వెంకట్రామయ్య కిడ్నీ బాధితులతో కలసి దుస్సా లువాతో సత్కరించి సన్మానం చేశారు. స్విమ్స్ హాస్పిటల్ నెఫ్రో ప్లస్ నందు డయాలసిస్ చేసుకుంటున్న కిడ్నీ బాధితులకు ఏ సమస్య వచ్చినా అండ దండలు అందించి సహాయ సహకారాలు అందిం చాలని ఈ సందర్భంగా వెంకట రామయ్య కోరారు. ఈ మేరకు సూపరిం టెండెంట్ భూపాల్ మాట్లాడుతూ కిడ్నీ బాధితుల అవస్థలు నాకు తెలుసు నని, వారికి ఏ సమస్య వచ్చినా తాను బాధ్యతగా వ్యవహరించి వారి కుటుంబ సభ్యునిగా సహాయ సహకారాలు అందిస్తానని, బాధితులు మనోధైర్యం కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెఫ్రో ప్లస్ నందు పనిచేయుచున్న మునిరెడ్డి, కిడ్నీ బాధితులు భార్గవ్, ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ తిరుపతి జిల్లా
ప్రధమ మహాసభలను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : ఈనెల డిసెంబర్ 17 18 19 తేదీల్లో మూడు రోజులు పాటు కాళహస్తి పట్టణం నందు అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటియుసి మనదేశంలో ఏర్పడిన మొట్టమొదటి కేంద్ర కార్మిక సంఘం 1920 అక్టోబర్ 30వ తేదీన దేశ వాణిజ్య రాజధాని ముంబై నగరంలో ఏర్పడింది సంపూర్ణ స్వతంత్రం కావాలని అందరికన్నా ముందే నినాదించిన సంఘం మనది దేశం స్వతంత్ర కోసం యావత్తు కార్మిక వర్గాన్ని కోరులో నిలిపిన సంఘం మనది అలాంటి కార్మిక సంఘం మహాసభలు జయప్రదం చేయాలని కార్మిక సంఘాలకు పిలుపునిచ్చారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై గల్లి నుండి ఢిల్లీ దాకా రాజులైన పోరాటం చేస్తూ 14 సంవత్సరాలు చరిత్ర కలిగిన ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్మిక వర్గాన్ని ఐక్యం చేయడంలోనూ కార్మిక సమస్యలు పరిష్కరించాలని అగ్రగామిగా ఉంటూ దేశంలో అనేక కార్మిక చట్టాలకు కృప కల్పన చేయడంలోను బ్రిటిష్ వారిని భారతదేశం తరిమికొట్టడంలోనూ స్వతంత్ర పోరాటంలో కార్మిక వర్గాన్ని చేసిన ఏకైక యూనియన్ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోట్లుగా మార్చి కార్మికులను కట్టు బానిసలు చేసే ప్రయత్నం చేస్తున్నది. దీన్ని రాష్ట్రంలో ఉన్న జాతర రెడ్డి గుడ్డిగా అమలు చేస్తున్నది బ్రిటి ష్ కాలం నుండి పోరాట సాధించుకున్న కార్మిక చట్టాలు తొక్కుతున్నాయి కార్మికులు బానిసలుగా మారుతున్నారుమెడికల్ కాంటాక్ట్ కార్మికులు వేల సంఖ్యలో పనిచేస్తున్నారు. 16 వేల రూపాయలు వేతనం ఇవ్వాల్సి ఉండగా 11900 ఇస్తున్నారు. ఆటో రంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆశా కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని అంగన్వాడి కార్మికులకు కూడా కనీస వేతనం అమలు చేయాలని కోరారు స్కీం వర్కర్లుగా పనిచేస్తున్న కార్మికులను రాజకీయ వేధింపులు నుండి మానుకోవాలని కోరారు కార్మిక రంగా సమస్యలన్నింటిమీద ఈ మహాసభలో నిర్ణయించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ పుత్తూరు పట్టణ కార్యదర్శి మహేష్ ఏఐటీయూసీ ఆటో వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు కైలాసం పుత్తూరు మండల అధ్యక్షులు కోదండపాణి లారీ ట్రాన్స్పోర్ట్ యూనియన్ అధ్యక్షులు గోపి టాక్సీ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు సెల్వ రాజా చారి ఆఫీస్ బేరర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

పంటలకు నష్టపరహారం చెల్లించాలి : టిడిపి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ :- మండలం తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలంటూ టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ డిమాండ్ చేశారు. మండలంలో సోమవారం తెలుగుదేశం పార్టీ సత్యవేడు మాజీ శాసనసభ్యులు హేమలత బృందం గోవిందప్ప నాయుడు కండ్రిగ , ఆర్ అనంతపురం, చిన్నాయగుంట పంచాయితీ పరిధిలోని పంట పొలాలను పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో1500 ఎకరాల వరి పంట, 400 ఎకరాల వరకు మిరప పంట,50 ఎకరాల ఆరుతడి పంటలు, 200 ఎకరాల నారుమడులు తీవ్రంగా దెబ్బతిన్నాయి, విసుక మేటలువేసి, కొన్ని పొలాల్లో నీళ్లు ఎక్కువ రోజులు నిల్వ ఉండటం వలన వరి పంట కుళ్ళి పోయాయియన్నారు రైతులు పంట పనికిరాకుండా, చాలా ఇబ్బంది పడుతున్నారు, కనుక ప్రభుత్వం వారు వారికి వెంటనే పూర్తి నష్టపరిహారం చెల్లించి మరల పైరులు పెట్టుకునేందుకు సహకరించాలని, డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి కార్యదర్శి మునుస్వామి యాదవ్, పార్లమెంటు రైతు అధ్యక్షులు గోపీనాథ్ రెడ్డి, మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు యం సుధాకర్ నాయుడు, క్లస్టర్ కన్నయ్య నాయుడు ,రైతు నాయకులు గోవింద్ చౌదరి, మనీ, మురళి నరేంద్ర యాదవ్, గోవిందప్ప నాయుడు కండ్రిగ, సర్పంచ్ మునీశ్వరి, చిన్నయిగుంట సర్పంచులు ప్రకాష్ నాయుడు రైతులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర - వి. కోట: మండలానికి చెందిన సుమారు పది మంది లబ్ధిదారులకు స్థానిక శాసనసభ్యులు ఎన్. వెంకటేగౌడ, జిల్లా పరిషత్ ఛేర్మెన్ జి. శ్రీనివాసులు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ కార్డులు లేకున్నా వివిధ వ్యాధులకు వైద్యం పొందిన వారికి కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. రూ, 6,57000 చెక్కులను మద్దిరాల కు చెందిన రమాదేవి, వెంకటేపల్లికి చెందిననందిని, ముదరందొడ్డి కి చెందిన దీప, కాంచి మిట్ల పల్లికి చెందిన దిలీప్, చల్లపల్లి చెందిన సరోజమ్మ, ముమ్మిడేర్లప ల్లికి చెం దిన యశ్వంత్, గోవిందపురం కు చెందిన నాగరాజు, ముమ్మిడేర్లపల్లికి చెందిన పార్వతమ్మ, సి. ఎల్లాగరం కు చెందిన జి. ఎస్. ఉదయ్, బైరుపల్లి పెల్లికి చెందిన నవ్వ లు ఎమ్మెల్యే, ఛేర్మెన్ ల చేతుల మీదుగా అందుకున్నారు.

చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరి



విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు:- చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలని కల్లూరు పి హెచ్ సి వైద్య అధికారిణి జానకి రావు అన్నారు.పులిచెర్ల మండలం కల్లూరు బీసీ కాలనీలో సోమవారం మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమాన్ని వైద్య అధికారిణి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యదికారిణి మాట్లాడుతూ ఇంద్రధనస్సు కార్యక్రమం వారం రోజులపాటు నిర్వహిస్తామని ప్రతి చిన్నారికి వ్యాధి నిరోధక టీకాలు వేసి చిన్నారికి సోకే వ్యాధులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు చికిత్సలపై అవగాహన కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది శారద, ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గడప గడపకి చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలం బుచ్చినాయుడు పల్లి గ్రామపంచాయతీ లోని శంకరయ్య గారి పల్లి లో గడప గడపకి మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. గణపతి పూజతో మొదలుపెట్టి శంకరయ్య గారి పల్లి, శంకరయ్య గారి పల్లి ఎస్టీ కాలనీ ప్రజలకు ప్రభుత్వ అందించిన పథకాలు గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చంద్రగిరి మండల ఎంపీపీ నిధులతో ఒహెచ్ఎస్ఆర్ ట్యాంక్ మరమ్మత్తు చేయడం జరిగింది. శంకరయ్య గారి పల్లి ఎస్టీ కాలనీ వరకు నూతనంగా తాగునీటి పైపులైను వేయడం జరిగింది. ఈ పైపులైన్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి చంద్రగిరి మండల ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి,కొట్టాల చంద్రశేఖర్ రెడ్డి,మిట్టపాలెం గ్రామ సర్పంచ్ ప్రవీణ్ రెడ్డి, మాజీ ఎంపిటిసి నాగరాజు చంద్రగిరి మండల వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

నాదెండ్ల మనోహర్ అక్రమ అరెస్టును ఖండించిన జనసేన

విశాలాంధ్ర - పుంగనూరు:పట్టణంలోని జనసేన నేతలు జిల్లా కార్యదర్శి పగడాల రమణ నేతృత్వంలో సోమవారం రోజున మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పగడాల రమణ మాట్లాడు తూ విశాఖపట్నంలో టైక్వాన్ జంక్షన్ మూసి వేయడం వలన ప్రజలు చాలా తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని వాటిని వెంటనే తెరిపించాలనే ఉద్దేశంతో శాంతియుత నిరసన కార్యక్రమానికి బయలుదేరినటువంటి మా జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌ను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి అక్రమ కేసులకు జనసైనికులు భయపడే ప్రసక్తి లేదని హెచ్చరించారు మా పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ ను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నరేష్ రాయల్ రూరల్ పార్టీ అధ్యక్షులు విరుపాక్షి చౌడేపల్లి అధ్యక్షులు పురుషోత్తం రొంపిచర్ల అధ్యక్షులు శేఖర్ రాయల్ పులిచర్ల అధ్యక్షులు దీపా మోహన్ సీనియర్ నాయకులు మురళి రాయల్ బాలాజీ నాయక్ హరి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జేవీవీ సేవలు స్ఫూర్తి దాయకం
ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షరీనాబేగం

విశాలాంధ్ర - గూడూరు : జన విజ్ఞాన వేదిక గూడూరు శాఖ సేవలు స్ఫూర్తి దాయకమని ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షరీనాబేగం అన్నారు. పదేళ్లుగా ఆ వేదిక సభ్యులు ప్రతినెలా క్రమం తప్పకుండా ఆస్పత్రికి వచ్చే నిరుపేద గర్భిణులకు పౌష్టికాహారం అందిస్తున్నా రని కొనియాడారు. అనంతరం గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జేవివి నాయకులు నాగరాజు, చెంచునారాయణ, ప్రభా కర్, ఇబ్రహీం, బాబు, జగదీష్, సాయి, రామమోహనరావు, వైద్యులు, జేవీవీ సభ్యులు పాల్గొన్నారు.

రాబోయేది గోపాలన్న రాజ్యం
---- ఇంటింటికి మీ బొజ్జలలో రిషితారెడ్డి ----

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : రాబోయేది చంద్రన్న ప్రభుత్వం గోపాలన్న రాజ్యం అని ఇంటింటికి మీ బొజ్జలలో బొజ్జల రిషితారెడ్డి అన్నారు. సోమవారం శ్రీకాళహస్తి పట్టణము 33 వ వార్డ్ నందు క్లస్టర్ ఇంచార్జి కంటా రమేష్,యూనిట్ ఇంచార్జి అర్ముగం, వార్డు నాయకులు వెంకట రమణ,హరి, రాజేంద్ర, సాయి కుమార్, ముని ఉదయ్, బాషా, కుమార్, రుషెస్ ఆధ్వర్యంలో ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసి తెలుగుదేశం పార్టీ వచ్చే 2024 ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. 33వ వార్డు ప్రజలు బొజ్జల రిషితా రెడ్డికి ఇంటింటా ఘన స్వాగతం పలికి మంగళ హరతులు పట్టారు. మహిళలు స్వచ్ఛందంగా వచ్చి పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా బొజ్జల రిషితారెడ్డి మాట్లాడుతూ వర్షాలకు దెబ్బతిన్న ఇళ్ళ ను పరిశీలించి వారిని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మనందరం కలిసి వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి తెలుగుదేశం ప్రభుత్వాన్ని గెలిపించుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్రవాడ ప్రవీణ్, మునిరజ నాయుడు, షాకీర్ అల్లి,గుర్రప్ప శెట్టి, పోలూరు శ్రీనివాసులు రెడ్డి, కే వి ప్రతాప్, మునికృష్ణ,ఉదయ్ కుమార్, సుధాకర్ రెడ్డి, ప్రకాష్ నాయుడు, దొరబాబు, వెంకటరమణ, నాగరాజు, జిలాని, సుబ్బారెడ్డి, జయప్రకాశ్, యం.యస్ రెడ్డి,వజ్రంకిషోర్,డివినారాయణ,ఖాదర్ బాషా, మీర్జ,భాస్కర్ గౌడ్, కృష్ణమ నాయుడు,దేవిమోహన్,మురళి,దిలీప్, ముని సుబ్బా రెడ్డి, సురేష్,షఫీ, కరీం,అస్మాత్, పవన్ నాయుడు, సురేష్ నాయుడు, కిట్టు, దయా కర్, శివ రెడ్డి,యశ్వంత్,పవన్, సాయి నాయుడు, బాలాజీ రెడ్డి, సిద్దులయ్య, హేమంత్, లక్ష్మణ్, రామకృష్ణ, ప్రసాద్, సుబ్రహ్మణ్యం, యస్వంత్, మహిళలు చంద్రమ్మ, కృష్ణవేణి,సుమతి,అనిత,కుమారి,సుభాషిణి,సుజాత,తులసి,అనూష,అమరావతి ,చంద్రకళ, చంద్రకళ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పచ్చదనంతో వాతావరణ కాలుష్యాన్ని నివారించవచ్చు

విశాలాంధ్ర - పులిచెర్ల-కల్లూరు: పచ్చదనంతో వాతావరణ కాలుష్యాన్ని నివారించవచ్చునని హెచ్ఎం శ్రీవాణి అన్నారు .పులిచెర్ల మండలం కల్లూరు ఉన్నత పాఠశాలలో నేషనల్ గ్రీన్ కోర్ హరిత పాఠశాల కార్యక్రమంలో భాగంగా గ్రీన్ మాస్టర్ వెంకట సిద్ధులు, డివిజనల్ కన్వీనర్ రాజేంద్ర ఆధ్వర్యంలో ప్రకృతికి హాని కలిగించడం మానేద్దాం- పచ్చని ప్రగతిని సాధిద్దాం అనే నినాదంతో పాఠశాల ఆవరణంలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న వైద్యాధికారిణి జానకిరావు మాట్లాడుతూ మొక్కలు పెంచడంలో ప్రజలు భాగస్వామ్యులై సంరక్షించాలని పచ్చని చెట్లు ప్రగతికి మెట్లని అన్నారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేణుగోపాల్ ,సైదుల్లా, స్నేహమాలిని, చంద్రబాబు, నవాబ్ జాన్, రేణుకా దేవి విద్యార్థులు పాల్గొన్నారు.

అన్నదాతల ముఖాల్లో వెల్లివిరిసిన ఆనందం
---- డికెటి భూమికి శాశ్వత హక్కు ----

విశాలాంధ్ర - చంద్రగిరి: పనపకం పంచాయతీ అరగెలవారిపల్లెలో అన్నదాతల మొహాల్లో ఆనందం వెల్లి విరిసింది. భూ పరిపాలనా సంస్కరణల్లో భాగంగా అసైన్డ్ భూముల లబ్దిదారులకు పూర్తి హక్కులు పునరుద్ధరిస్తూ చంద్రగిరి మండలం పనబాకం పంచాయతీ అరిగెలవారిపల్లిలో లబ్ధిదారులకు శాశ్వత ప్రాతిపదికన పట్టాలు ను సోమవారం తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చేతుల మీదుగా 23 మంది లబ్ధిదారులకు 15 ఎకరాల డీకేటీ భూమికి శాశ్వత హక్క కల్పిస్తూ పట్టాలు పంపిణీ చేశారు. అన్నదాతలకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అండగా నిలిచారు. అసైన్డ్ భూముల నిరుపేద లబ్దిదారులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసినంతగా మరే రాష్ట్రం చేయలేదని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకే పాలన అందిస్తుండటం ముఖ్యమంత్రి జగనన్నకే సాధ్యమన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చే నాయకుడు సీఎం జగనన్న అని నిత్యం ప్రజా సంక్షేమానికి సంకల్పించే ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ అందరివాడిగా అందుబాటులో ఉంటూ పిలిస్తే పలికే నాయకుడు గా మీ అందరి మన్ననలు పొందడమే ధ్యేయంగా పనిచేస్తున్నానని మోహిత్ రెడ్డి తెలిపారు. మీకు ఏ ఆపద వచ్చినా తండ్రి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సహకారంతో ఆదుకొనేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ప్రజలంతా తమ సొంత బిడ్డ వలె భావించి అదరిరించి తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి, ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, నాయకులు దేవా రెడ్డి, మణి యాదవ్, తాసిల్దార్ శిరీష, లబ్ధిదారులు, నాయకులు కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.

తుఫాను బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణం ప్రాజెక్టు వీధిలో తుఫాను బాధితులకు సోమవారం ప్రభుత్వం తరపున నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. బాధితులకు బియ్యం, ఆయిల్, పప్పులు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి కుమార్తె పవిత్రారెడ్డి బియ్యపు అందించారు. అదేవిధంగా ఒక వ్యక్తి ఉన్న కుటుంబానికి రూ.1,000, ఇద్దరు ఉన్న కుటుంబానికి రూ.2వేలు, ఇద్దరి కంటే ఎక్కువ మంధి ఉన్న కుటుంబానికి రూ.2,500 వంతున ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా పవిత్రా రెడ్డి మాట్లాడుతూ... మిచౌంగ్ తుఫాను ప్రభావంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం, నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం హర్షణీయమన్నారు. గతంలో ఏ ప్రభుత్వం ఇలా సాయం చేయలేద న్నారు. ప్రజలను సకాలంలో ఆదుకున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి నియోజకవర్గ ప్రజల తరఫున ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు భరత్ రెడ్డి, జయకృష్ణ రెడ్డి, శంకర్, మున్నా స్వామి, అయ్యప్ప, సతీష్, క్రిష్ణ, కార్తీక్, చెంచమ్మ, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్లో ఉన్న జీతాలు వెంటనే చెల్లించాలి: ఏఐటియుసి

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: నగిరి ఏరియా హాస్పిటల్ లో పనిచేసేటువంటి పారిశుద్ధ కార్మికులకు పెండింగ్లో ఉన్న మూడు నెలల జీతాలు ఇచ్చి పని భారాన్ని తగ్గించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ శానిటేషన్ యూనియన్ ఏ ఐ టి యు సి అనుబంధం ఏరియా హాస్పిటల్ కార్యదర్శి, నగోమీ అధ్యక్షతన ఈరోజు నగిరి ఏరియా హాస్పిటల్ (సూపరిండెంట్) వైద్యాధికారి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసేటువంటి పారిశుద్ధ కార్మికులకు ప్రతి నెల జీతాలు ఇచ్చే కార్మికుల ఆదుకోవాలని ప్రభుత్వానికి అనేకసార్లు విన్నవించుకున్న ప్రభుత్వం గానీ సంబంధించిన కాంట్రాక్టర్ గాని, స్పందించకపోవడం దారుణం. జిల్లా వైద్యాధికారులు ఇప్పటికైనా స్పందించి జిల్లాలో పనిచేసేటువంటి హాస్పిటల్ కార్మికులకు పెండింగ్లో ఉన్న జీతాలను చెల్లించాలని ఏ ఐ టీ యు సి గా డిమాండ్ చేస్తున్నాము. పెండింగ్లో మూడు నెలల జీతాలను క్రిస్మస్ పండుగ సందర్భంగా ఇవ్వాలని కోరారు. కార్మికులగా ఎక్కువ శాతం ఎస్సీ ఎస్టీ కార్మికుల పనిచేస్తున్నారు కనీసం పండగలు పూటైనా జీతాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సంబంధించిన కాంట్రాక్టర్ స్పందించాలని డిమాండ్ చేశారు. నగిరి ఏరియా హాస్పిటల్ లో పనిచేయు కార్మిక సంఖ్య తక్కువగా ఉన్నందున పదిమంది కార్మికులను కావాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కార్మిక సంఖ్య పెంచేంతవరకు పోరాటం కొనసాగిస్తామని చెప్పారు. నగరి ఏరియా హాస్పిటల్ మెడికల్ సూపర్నెంట్ శ్రీమతి ప్రభావతి గారికి వినతి పత్రం అందజేశారు . సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రిస్మస్ పండగలోపు జీతాలు వేసే విధంగా సంబంధించిన కాంట్రాక్టర్ తో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హాస్పిటల్లో కార్మిక సంఖ్య పెంచే విధంగా సంబంధించిన జిల్లా అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ లో అభివృద్ధి కమిటీ సభ్యులు కృష్ణమూర్తి సీనియర్ నాయకులు వెలన్ బాషా రాజేంద్ర చిన్న రాసు,శేఖర్ యూనియన్ కార్యదర్శి నగోమి,అమ్ములు,సుమతి మళ్ళికమ్మ సహాయమ్మ రాజేశ్వరీ అముధ కార్మికులు పాల్గొన్నారు.

శ్రీవనరాజవిఘ్నేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో

ఘనంగా కార్తీక వన మహోత్సవాలు

విశాలాంధ్ర-సత్యవేడు:సత్యవేడు అటవీ అభివృద్ధి సంస్థ ప్రాంగణంలో ప్రసిద్ధిగాంచిన శ్రీవనరాజవిఘ్నేశ్వరస్వామి ఆలయ ఆవరణములో సోమవారం ఘనంగా కార్తీక వనభోజన మహోత్సవాలు జరిగింది.కార్తీక సోమవారం,మాసశివరాత్రి పురస్కరించుకొని అటవీ అభివృద్ధి సంస్థ డివిజనల్ మేనేజర్ బ్రహ్మయ్య ఆధ్వర్యంలో కార్తీక వన భోజనం మహోత్సవాలను వైభవ్వేతంగా నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ నైనార్ శ్రీనివాసులు స్వామివారి సేవలో పాల్గొన్నారు.తదనంతరం ఉసిరి చెట్టు కింద అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయడం జరిగింది.మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు.అనంతరం ఆలయాన్ని సందర్శించిన భక్తులందరికీ అటవీ అభివృద్ధి సంస్థ అధికారులు వనభోజనం ఏర్పాటు చేశారు.ఈ క్రమంలో చెట్ల కింద కూర్చున్న వందలాది మంది భక్తులకు అటు అభివృద్ధి సంస్థ సిబ్బంది వనభోజనం వడ్డించారు. భక్తులు సామూహికంగా ఒకరినొకరు ఆప్యా యంగా పలకరిస్తూ భోజనం తిన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మస్తాన్,వైయస్సార్ ఇందిరా క్రాంతి ఏపిఎం స్వర్ణలత, అటవీ అభివృద్ధి సంస్థ అధికారులు సోము, రమేష్,మహేష్,శ్రీధర్ గౌడ్,జానకి పలువురు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కాంటాక్ట్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

---- రౌండ్ టేబుల్ సమావేశంలో రాధాకృష్ణ పిలుపు ----

విశాలాంధ్ర - తిరుపతి: టీటీడీ కాంట్రాక్ట్ వర్కర్స్ గోవిందరాజస్వామి సత్రాల్లో పనిచేస్తున్న 54 మంది కాంటాక్ట్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని ఏఐటియుసి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాధాకృష్ణ సిపిఐ తిరుపతి నియోజకవర్గ కార్యదర్శి విశ్వనాథంలు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీటీడీ చైర్మన్ అలాగే బోర్డ్ సభ్యులు జోక్యం చేసుకొని కాంట్రాక్టర్ భాస్కర్ నాయడు తో మాట్లాడి ఈ 54 మందిని టీటీడీ లో ఎక్కడో ఒక దగ్గర వీరికి ఉపాధి కల్పించాలని ఈ 54 కుటుంబాలకు న్యాయం చేయాలి అని టీటీడీలో దాదాపుగా 15 వేల మందికి పైగా కాంటాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారు. అలాగే తిరుపతి మునిసిపాలిటీలో కూడా టీటీడీ కొంతమందిని పారిశుధ్య కార్మికులుగా తీసుకోవాలని ప్రయత్నం చేస్తుంది టీటీడీ తలుచుకుంటే ఈ 54 మందిని ఎక్కడో ఒక ఎక్కడో ఒక దగ్గర అకామిడేట్ చేయడానికి ఇబ్బంది లేదని పెద్ద మనసుతో వీరందరికీ ఉపాధి చూపాలని కోరారు.లేనిపక్షంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అలాంటి అవకాశం లేకుండా టీటీడీ ప్రతిష్టకు భంగం కలగకుండా చూడవలసిన బాధ్యత ఉంది అని తెలియజేశారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ఎన్ డి. రవి అధ్యక్షత వహించారు. ఇంకా ఈ కార్యక్రమంలో టిటిడి కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవ సలహాదారు సిహెచ్ శివకుమార్ ఏఐటియుసి జిల్లా ఆఫీస్ బేరర్స్ చంద్రశేఖర్ రెడ్డి కేవై రాజా ,శివ ,ఏఐటీయూసీ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు మహేంద్ర. బాబు. అల్లాబకస్ .శ్రీనివాసులు. ఏపీ బాల. టిటిడి కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు అధ్యక్ష కార్యదర్శులు ద్రాక్షాయని .అరుణ. వర్కింగ్ ప్రెసిడెంట్ సరిత నాయకులు గంగులమ్మ, గీత, వనజ .శివమ్మ. వెంకటరత్నమ్మ. జ్యోతి .లక్ష్మమ్మ. అమ్ములు. సరిత. మరియు పెద్ద ఎత్తున కాంటాక్ట్ కార్మికులు ఏఐటీయూసీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు

తుఫాను భాధితులను ఆదుకోండి

విశాలాంధ్ర - వరదయ్య పాలెం :వరదయ్యపాలెం సి పి ఎం మండల నాయకులు గౌస్ భాష,భారత కార్మిక సంఘాల సమాక్య, వరదయ్యపాలెం కార్యదర్శి బుర్రా కృష్ణమూర్తి వారి ఆధ్వర్యంలో ఈ రోజు మండల రెవిన్యూ అధికారి గౌరిశంకర్ రావుకు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా బుర్రా కృష్ణమూర్తి మాట్లాడుతూ గత దినాలలో మిచౌంగ్ తుఫాను ప్రభావంతో వరదయ్యపాలెం మండల చుట్టూ ప్రక్కల ఉన్న రైతులు ఎంతో నష్టపోయారాని వారికి ప్రభుత్వం ద్వారా సాయం అందించాలని విజ్ఞప్తి చేసారు.సిపిఎం మండల నాయకులు గౌస్ భాష మాట్లాడుతూ మండలం లోని అనేక గ్రామాలలో కరెంటు లేక ఇబ్బందులు పడుతున్నారు అని తెలియచేసారు.ఇండ్లు పడిపోయి ఇబ్బందులు పడుతున్న ప్రజలు లేకపోలేదు అని తెలియచే సారు. ఇందులో బి ఎస్ పి మండల అధ్యక్షులు సి శంకరయ్య,చెంగలరాయలు,మనోహర్లుపాల్గొన్నారు.

11 కెవి విద్యుత్ తీగలు తగిలి యువకుడికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - పుంగనూరు: విద్యుత్ తీగులు తగిలి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలో చోటుచేసుకుంది వివరాలు ఎలా ఉన్నాయి మండలంలోని ఏ కొత్తకోట క్రాస్ వద్ద రాయలపేట రోడ్డులో పట్టణానికి చెందిన లతీఫ్ 28 అనే యువకుడు షెడ్డు పనులు చేస్తుండగా పైన ఉన్న 11 కెవి విద్యుత్ తీగులు పగలడంతో యూకల్ శరీరం బాగా కాలిపోవడం జరిగింది గమనించిన స్థానికులు 108 వాహనానికి సమాచారం ఇవ్వడంతో 108 వాహనం ద్వారా ప్రభుత్వ వైద్యశాలకు తరలించడం జరిగింది వైద్యులు వైద్యసికిత్స నిర్వహించి మెరుగైన వైద్యంకోసం తిరుపతి కు రెఫర్ చేయడం జరిగింది.

ముక్కంటి సేవలో పారిశ్రామిక వేత్త సంజీవ్ గోయెంకా

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని సోమవారం ప్రముఖ పారిశ్రామిక వేత్త, ఆర్ పీఎస్ జీ మల్టీ నేషనల్ కంపెనీ అధినేత సంజీవ్ గోయెంకా కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి వీరికి దక్షిణ గోపురం వద్ద ఆలయ సాంప్రదాయాలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలాగే శ్రీకాళహస్తికే ప్రఖ్యాతి గాంచిన కలంకారీ కండువాను కప్పి స్వామి వారి ప్రతిమను అందజేశారు. ఈ సందర్భంగా సంజీవ్ గోయింకా మాట్లాడుతూ... కార్తీక మాసంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే ఉదయం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి చాలా అద్భుతంగా ఏర్పాటు చేశారని తెలిపారు. త్వరలోనే రేణిగుంట వద్ద ఒక సాఫ్ట్ వేర్ కంపెనీని కూడా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి కోరారని... దానిని కూడా తమ టీం సభ్యులను పంపి త్వరలోనే శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలకు ఒక మంచి వార్త తెలియజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బియ్యపు పవిత్రారెడ్డి, బియ్యపు ఆకర్ష్ రెడ్డి, ఆలయ ఈవో రామారావు, అధికారులు పాల్గొన్నారు.

గుడిసి బండలో జోరుగా బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ

విశాలాంధ్ర - పుంగనూరు:మండలంలోని గుడిసి బండ పంచాయతీ పరిధిలో నియోజవర్గ టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రోజున పార్టీ నాయకులు కార్యకర్తలు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది అందులో భాగంగా కరపత్రాలను ఇంటింటా పంచుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు గత టిడిపి ప్రభుత్వం హయాంలోనే అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అన్యాయం అన్నారు అంతేగాక నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్మెంట్ చేసి వారందరికీ ఉద్యోగాలు వచ్చే విధంగా తెలుగుదేశం పార్టీ కృషి చేయడం జరిగిందన్నారు ప్రజల సంక్షేమం కోసం నిత్యము పాటుపడే తెలుగుదేశం పార్టీకి 2024 ఎన్నికల్లో ప్రజలు అండగా నిలబడాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సివి రెడ్డి కుమార్ రెడ్డి అప్ప యాదవ్ రమణ యాదవ్ వెంకటరమణ ప్రసాద్ స్వామి నాగరాజా జనసేన నాయకులు జిల్లా ప్రోగ్రాం కమిటీ చైతన్య రాయల్ పాముల హరి తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై నేరాల్లో ఆంధ్రప్రదేశ్ దే అగ్రస్థానం: చక్రాల ఉష

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మహిళలపై నేరాల్లో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉందని తిరుపతి పార్లమెంటు తెలుగు మహిళ అధ్యక్షురాలు చక్రాల ఉష అన్నారు. ఈ మేరకు ఆమె సోమవారం శ్రీకాళహస్తిలో విలేకరులతో మాట్లాడారు. మహిళల ఆత్మగౌరవానికి భంగం కలిగించే ఘటనల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే మొదటి స్థానంలో నిలవడం బాధాకరమన్నారు. విస్తీర్ణం, జనాభాలోనూ మనకంటే పెద్దదైన మహారాష్ట్ర ఈ అంశంలో రెండో స్థానంలో ఉండగా... ఏపీలో అక్కడి కంటే ఎక్కువగా ఈ నేరాలు చోటుచేసుకున్నాయన్నారు. ఐపీసీలోని సెక్షన్ 509 కిందకు వచ్చే ఈ తరహా నేరాలు గతేడాది దేశవ్యాప్తంగా 8,972 నమోదు కాగా... వాటిలో 3,145 (35.05 శాతం) ఏపీలోనే ఉండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోందన్నారు. జాతీయ స్థాయిలో ఈ నేరాల రేటు 1.3 శాతం కాగా... ఏపీలో ఏకంగా 11.9 శాతంగా ఉందన్నారు. ఇక వ్యభిచారం కోసం మహిళల అక్రమ రవాణా అత్యధికంగా జరుగుతున్న రాష్ట్రాల జాబితాలో ఏపీ మూడో స్థానంలో ఉందన్నారు.రాష్ట్రంలో మహిళలు, బాలలు, వృద్ధులపై నేరాలు విపరీతంగా పెరిగి పోయాయని చక్రాల ఉష ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆర్థిక, సైబర్ నేరాల సంఖ్య గణనీయంగా పెరిగి పోయాయన్నారు. హత్యాయత్నాలు, అపహరణలు పెరిగాయన్నారు. జాతీయ నేర గణాంక సంస్థ (ఎన్సీఆర్బీ) సోమవారం విడుదల చేసిన వార్షిక నేర నివేదిక-2022 ఈ వివరాలు వెల్లడించిందన్నారు. ఆ గణాంకాలు విశ్లేషిస్తే మన రాష్ట్రంలోని దారుణ పరిస్థితులు కళ్లకు కడుతున్నాయన్నారు. మహిళలపై నేరాలు రేటు జాతీయ స్థాయిలో 66.4 శాతం ఉండగా... ఏపీలో మాత్రం 96.2 శాతం ఉంద న్నారు. ఆర్థిక నేరాల రేటు జాతీయ స్థాయిలో 14 శాతం ఉండగా... ఏపీ లో 17.5 శాతం ఉందన్నారు. ప్రభుత్వ వ్యతిరేక చర్యలకు పాల్పడుతు న్నారంటూ నమోదు చేసిన కేసుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగిం దన్నారు. 2021లో ఇలాంటివి 115 కేసులు పెట్టగా... గతేడాది 134 కేసులు నమోదుచేశారన్నారు. మానవ అక్రమ రవాణా కేసుల్లో ఏపీ దేశంలో నాలుగో స్థానంలో ఉందన్నారు. పాలకుల అసమర్థతతోనే ఈ నేరాలు పెరిగి పోయాయని చక్రాల ఉష ఆరోపించారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి మహిళలపై జరుగుతున్న నేరాలు అరికట్టాలని చక్రాల ఉష డిమాండు చేశారు.

ఆర్థిక మంత్రి రాజీనామా చేయాలి : ఎస్టీయూ

విశాలాంధ్ర -చిత్తూరు: ప్రభుత్వ యంత్రాంగంలో పునాది రాళ్ళలా పనిచేసే ఉద్యోగ,ఉపాధ్యాయులకు సక్రమంగా జీతాలు ఇవ్వలేని ఆర్థికమంత్రి తన పదవికి రాజీనామా చేయాలని ఎస్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గంటా మోహన్ డిమాండ్ చేశారు.ఈమేరకు సోమవారం ఆయనొక ప్రకటన విడుదల చేస్తూ, అనంతపురం జిల్లాలో ఒక టీచర్ ,జీతాల సమస్య కారణంగా ఆత్మహత్యకు పాల్పడడం దురదృష్టకరమని పేర్కొన్నారు. సమస్యలపై,అధికారుల వివరీత పోకడలపై పిడికిలి బిగించి పోరాడాలే తప్ప పిరికితనం ప్రదర్శించరాదన్నారు. ఇప్పటికైనా భజన సంఘాలు, పైరవీల సంఘాలు, ఉద్యమ సంఘాలతో కలసిరావాలని విజ్ఞప్తి చేశారు.ఉద్యోగుల,ఉపాధ్యాయుల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్సీలు ఇప్పటికైనా నోరు విప్పాలని కోరారు. సక్రమంగా జీతాలు అందక , ఉద్యోగులు, ఉపాధ్యాయులు బ్యాంకుల దృష్టిలో ఎగవేతదారులుగా ముద్రపడుతున్నారని,పలు అవమానాలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వృద్ధాప్యంలో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పెన్షనర్ల తిప్పలు వర్ణనాతీతమన్నారు. నెలల తరబడి జీతాలు అందని కాంట్రాక్ట్,అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల కుటుంబాలను పలకరిస్తే, అధికారులకు క్షేత్ర స్థాయి సమస్యలు తెలుస్తాయన్నారు. లక్షల్లో ప్రజాధనం వినియోగించే సలహాదారులు కళ్ళు తెరిచి, సమస్యలు చూసి, సి ఎం దృష్టికి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు, నష్ట నివారణ చర్యలు తీసుకోకపోతే, ఉద్యమాలు తీవ్రస్థాయిలో జరుగుతాయని హెచ్చరించారు.

కార్పొరేషన్ అధికారులకు సమ్మె నోటీసు

విశాలాంధ్ర - చిత్తూరు:మున్సిపల్ కార్పొరేషన్ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా ఈనెల 27 వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేపట్టడానికి రాష్ట్ర జేఏసీ సంఘం పిలుపు ఇవ్వడం జరిగింది అందులో భాగంగ చిత్తూరు నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ హెల్త్ ఆఫీసర్ లకు సంఘ నేతలు సమ్మెనోటీసు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు యస్ .నాగరాజు, ఏఐటీయూసీ నాయకులు వి సీ గోపీనాథ్, కే.మణి, దాసరి చంద్ర , కే రమాదేవి నాయకులు జయశంకర్ వినాయక చిరంజీవి సుగుణ సుకన్య ఈశ్వర రమణి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి టీడీపీ తోనే సాధ్యం

విశాలాంధ్ర – పాకాల : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి టిడిపి తోనే సాధ్యమని చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పులివర్తి నాని తనయుడు పులివర్తి వినిల్ తెలిపారు. సోమవారం పాకాల పట్టణంలోని భారత మిట్టలో పులివర్తి వినీల్ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఇటీవల విడుదల చేసిన మినీ మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటికి పంచారు. ఈ సందర్భంగా వినీల్ మాట్లాడుతూ ప్రస్తుత వైకాపా ప్రభుత్వంలో రాష్ట్రం లోని అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోయారని ,వారిని ఆదుకోవడానికి చంద్రబాబు నాయుడు మినీ మేనిఫెస్టో ద్వారా పలు సంక్షేమ పథకాలను రూపొందించారని దీని ద్వారా అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతుందన్నారు. కావున వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి అధికారంలోకి వచ్చేలా చూడాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మండలంలోని టిడిపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా మండల అధ్యక్షుని జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - రామకుప్పం : వైసీపీ మండల అధ్యక్షులు బాబు రెడ్డి జన్మదిన వేడుకలను ఆ పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా సోమవారం మండల వైసీపీ అధ్యక్షుడు బాబురెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ భారీ కేక్ కట్ చేసి బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు బ్రెడ్ మరియు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కో కన్వీనర్ చంద్రారెడ్డి, ఎంపిపి సుబ్రహ్మణ్యం, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు మురళి, జెడ్పీటీసీ నితిన్, మండల కో ఆప్షన్ సభ్యులు బర్కతుల్లా, మరియు కేశవరెడ్డి, మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు ప్రభుత్వ సహాయం

విశాలాంధ్ర -నాయుడుపేట: నాయుడుపేట మండలపరిధిలో గ్రామ గ్రామాన వరద బాధితులకు ప్రభుత్వ సాయం అందిస్తున్నారు. మర్లపల్లి గ్రామం నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కామిరెడ్డి రాజారెడ్డి, వైసిపి యువనేత కృష్ణస్వరూపరెడ్డి, మాజీ నీటిసంఘం అధ్యక్షుడు అన్నమేటి ప్రసాద్,మాజీ సర్పంచ్ దువ్వలి దువ్వల విజయమ్మ భర్త చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ చంగమ్మ భర్త దాసి వెంకటకృష్ణయ్య లతో కలిసి ప్రభుత్వ సాయాన్ని అర్హులైన పేదలకు అందజేశారు. ఈసందర్భంగా వైసీపీ అగ్ర నేత కామిరెడ్డి రాజారెడ్డి మాట్లాడుతూ, పార్టీలకు అతీతంగా వరద సాయం అర్హులైన ప్రతి పేదవాడికి అందజేస్తున్నామని తెలియజేశారు. 25కేజీల బియ్యం,ఒక కేజీ కందిపప్పు,ఒక లీటర్ మంచనూనె అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు.రైతులకు వరద వల్ల ఏదైనా ఇబ్బందులు ఎదురై ఉంటే,ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి రైతులను ఆదుకుంటామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

:ఇంఛార్జి జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు : ఈ నెల 15 నుంచి ప్రారంభం కానున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం కు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని,ఇంకా పెండింగ్ లో ఉన్న రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలని,అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి డిస్ప్లే బోర్డులకు సంభందించి పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేయాలని,ఎన్నికల ప్రక్రియలో క్లైమ్ లకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలనలు అత్యంత జాగ్రత్తగా చేయాలని ,అసైన్ మెంట్ పట్టాలను పంపిణీ చేసి న ప్రాంతాల్లో ఈ కే వై సీ పూర్తి చేయాలని ఇంఛార్జి జిల్లా కలెక్టర్ పి. శ్రీనివాసులు అన్నారు.సోమవారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నుండి ఆర్ డి ఓ లు ,తహశీల్దారులు, ఎంపిడిఒలు, ఈవోపీఆర్డీలు, ఎన్నికలకు సంబంధించిన సిబ్బంది తో వీడియో కాన్ఫరెన్స్ ను జిల్లా స్పోర్ట్స్ అధికారి బాలాజీ ,డి ఎల్ డి ఒ రవికుమార్ లతో కలసి నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 15 నుంచి ప్రారంభం కానున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నకు ఇప్పటికే ఆట వస్తువులు క్షేత్ర స్థాయిలో చేరుకున్నాయని వాటికి సంబంధించి రిసిప్టులు లు వెంటనే అప్లోడ్ చేయాలని అన్నారు.ఇంకా పెండింగ్ వున్న ప్రాంతాలలో పూర్తి చేయాలని అదేవిధంగా క్రీడా మైదానాలు పూర్తి చేసుకోవాలని గ్రామ వార్డు,అర్బన్ ప్రాంతాలలో ఇంకా పెండింగ్ వున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి డిస్ప్లే బోర్డుల ఏర్పాటు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.ఈ సందర్భంగా మండలాలలో ఇంకా పూర్తి చేయని మండలాల అధికారులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఎన్నికల ప్రక్రియలో మార్పులు చేర్పులకు సంబంధించి క్షేత్రస్థాయిలో ఉన్న దరఖాస్తులను క్షుణ్ణంగా ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల మేరకు వ్యవహరించడం చేయాలని లేని పక్షంలో చర్యలు తీవ్రంగా ఉంటాయని అన్నారు.ప్రధానంగా ఫారం 7 విషయంలో అత్యంత జాగ్రత్త గా పరిశీలించాలన్నారు.ఇతర ప్రాంతాలనుంచి వచ్చేవారు,వెళ్లిన వారి క్లైమ్ ల విషయంలో నిబంధనల ప్రకారం పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు. అసైన్ మెంట్ పట్టాలను పంపిణీ చేసి ఈ కే వై సీ కార్యక్రమం వెంటనే పూర్తి చేయాలని అన్నారు.మంగళవారం సాయంత్రం లోపు పూర్తి చేయాలని అన్నారు. ఫ్రీ హోల్డ్ రైట్ విషయంలో వి ఆర్ ఒ లు వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు.

రైతులకు ఆందోళన కలిగిస్తున్న ఏనుగుల గుంపు

విశాలాంధ్ర - వి. కోట: మండలంలో పదమూడు ఏనుగుల గుంపు రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. గత కొన్ని రోజుల క్రితం కర్నాటక ప్రాంతం నుండి మండలంలోకి ప్రవేశించిన పదమూడు ఏనుగుల గుంపు నక్కనపల్లి, కొమ్మరమడుగు, శీకార్లపల్లి, నాగిరెడ్డి పల్లి తదితర ప్రాంతాల్లో అనేక పంటలను తిని తొక్కి నాశనం చేసి రైతులకు అపార నష్టం వాటిల్లింది. అనంతరం మండలం మీదుగా తమిళనాడు అడవిలోకి వెళ్లిన ఏనుగుల మంద తిరిగి కర్నాటక ప్రాంతం వెళ్లేందుకు అదే దారిలో తిరుగు పయనమయ్యాయి. ఈ ప్రయాణంలో ఏనుగుల మంద దారిలో అనేక పంట పొలాల మీద వెళ్లాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో తమ పంటలకు తిరిగి నష్టం చేకూరుతుందంటతో రైతులు ఆందోళన చెందుతున్నారు. సోమవారం మండలం మీదుగా కర్నాటక ప్రాంతం వైపు వెళ్లే క్రమంలో సరిహద్దు లో జరుగుతున్న హైవే రోడ్డు పనులతో అక్కడ ఏనుగుల దారికి అసౌకర్యమో లేక మరో కారణమో కావచ్చు ఏనుగుల మంద మళ్ళీ మండలం లోకే వస్తున్నాయి. సోమవారం సాయంత్రం మద్దిమాకులపల్లి సమీపంలోని అటవీ ప్రాంతంలో బస చేసినట్లు అటవీ అధికారులు తెలిపారు

పేదలకు మంచి జరగాలంటే జగనన్నే రావాలి: వెందోటి

విశాలాంధ్ర –బాలాయపల్లి: ప్రజల భవిష్యత్తు బాగుండాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కృషి చేస్తున్నారని బాలాయపల్లి వైసీపీ పార్టీ అధ్యక్షులు వెందోటి కార్తీక్ రెడ్డి అన్నారు. అలాంటి మంచి చేసే నాయకుడు మరోసారి ముఖ్యమంత్రి కావడం చారిత్రకఅవసరమన్నారు. ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం మన్నూరు గ్రామం లో సోమవారం నిర్వహించారు.కార్యక్రమం లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలుతీర్చే లక్ష్యంతోనే జగనన్న ఎన్నో పథకాలు ప్రవేశపెడుతున్నారన్నారు. మనం చేసే ప్రతి కార్యక్రమంప్రజల అవసరాలు, సమస్యలు తీర్చడానికేనన్నారు.గడప గడపకు మన ప్రభుత్వం, మా నమ్మకం నువ్వేజగనన్న, జగనన్న సురక్ష.. ఇలా ఎన్నో కార్యక్రమాలద్వారా ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకొనిపరిష్కరిస్తున్నామన్నారు. జగనన్న పాలనలో మంచిని ప్రజలకు వివరించేందుకే ఆంధ్రప్రదేశ్ కు జగనేఎందుకు కావాలంటే కార్యక్రమం అని అన్నారు. జయంపు గ్రామం లో గ్రీన్ అంబాసిడర్ గా పనిచేస్తున్న ఒక వ్యక్తి కుమారుడు తాను లక్షలు పెట్టిన కాలేజీ లో ఉచితంగా చదువుతున్నాడు అంటే జగనన్న పాలనలో పేదవాడు గొప్ప చదువులు చదువుతున్నాడు అని చెప్పడానికి నిదర్శనం అన్నారు.

ఆద్యంతం అలరించిన ఎంపీడీఓ ప్రసంగం....

ఈ సభలో పాల్గొన్న మహిళలను ఉద్దేశించి మాట్లాడిన ఎంపీడీఓ ప్రమీల రాణి ప్రసంగం ఆద్యంతం అల్లరించింది. సభలో పాల్గొన్న మహిళలు చప్పట్లు తో ఎంపీడీఓ ప్రసంగం కొనసాగింది. ఈ కార్యక్రమం లో ఎంపీపీ గూడూరు భాస్కర్ రెడ్డి, సర్పంచ్ బట్టేపాటి అర్చన, నాయకులు కిషోర్ రెడ్డి, కాటూరు ప్రసాద్ రెడ్డి, సర్వేపల్లి సురేష్, సొసైటీ అధ్యక్షులు వెంకటరమణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

పేదల ఆర్థిక ఉన్నతకే సంక్షేమాన్ని అమలు చేస్తున్నాం

విశాలాంధ్ర- సత్యవేడు:పేదల ఆర్థిక ఉన్నత కోసమే రాష్ట్రంలో పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్టు సత్యవేడు వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి చెప్పారు.సోమవారం సత్యవేడు పట్టణంలోని మూడవ సచివాలయ ప్రాంగణంలో పంచాయతీ సెక్రటరీ ముని రవికుమార్ పర్యవేక్షణలో ఆంధ్రప్రదేశ్కు జగనే ఎందుకు కావాలన్న కార్యక్రమం జరిగింది.ముఖ్యఅతిథిగా వైఎస్ఆర్సిపి మండల నాయకులు బెల్ట్ రమేష్,సచివాలయ కన్వీనర్ కామాక్షమ్మ హాజరయ్యారు.ఈ సందర్భంగా సుశీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ 98 శాతం నెరవేర్చడం జరిగింది అన్నారు. ఇందులో భాగంగానే అమ్మ ఒడి,చేయూత,ఆసరా,రైతు భరోసా,విద్యా దీవెన,వసతి దీవెన వంటి పథకాలు ద్వారా లబ్ధిదారుల ఖాతాలోకి సొమ్ము జమ చేస్తున్నట్టు ఆయన గుర్తు చేశారు.ఈ పథకాలన్నీ అధిక భాగం మహిళల పేరుతోనే అమలు జరుగుతున్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు.అలాగే పరిపాలన సౌలభ్యం కోసం సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసినట్టు ఆయన చెప్పారు.తద్వారా పౌర సేవలు క్షేత్రస్థాయిలోనే ప్రజలకు అందే అవకాశం ఏర్పడిందన్నారు.గతంలో లాగా మండల కేంద్రాల్లోని కార్యాలయాలు చుట్టూ ప్రజలు ప్రదక్షణ చేసే దుస్థితి తప్పిందన్నారు.వైఎస్ఆర్సిపి మండల నాయకులు రమేష్ మాట్లాడుతూ దళారుల ప్రమేయం లేకుండా ప్రతి పథకంలోనూ లబ్ధిదారులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాలోకి సంక్షేమ పథకం సొమ్ము జమ చేయడం గతంలో ఎప్పుడూ లేదన్నారు.అంతకు మునుపు మూడవ సచివాలయంలో వైయస్ఆర్సీపీ మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి, రమేష్ తదితరులు సంక్షేమ పథకాల ప్రదర్శన బోర్డును ఆవిష్కరించారు. ప్రతి గ్రామ వాలంటీర్ పది రోజులు పాటు ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల కరపత్రాన్ని పంపిణీ చేయడంతో పాటు సంక్షేమ పథకాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు.అనంతరం కిట్లను గ్రామ వాలంటీర్లకు స్థానిక ప్రజాప్రతిభులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ ముని వేలు,పంచాయతీ సెక్రటరీ హరీష్,సునీల్, డిజిటల్ అసిస్టెంట్ ప్రకాష్, మహిళా పోలీసు సునీత,పలువురు గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

డైట్‌లో అలరించిన కళా ఉత్సవ్ పోటీలు

విశాలాంధ్ర-కార్వేటినగరం :కార్వేటి నగరంలోని జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్) లో సోమవారం నిర్వహించిన జిల్లా స్థాయి కళా ఉత్సవ్ పోటీలు విద్యార్థిని విద్యార్థుల ప్రదర్శనలతో ఆహుతులను అలరించాయి. ఈ సందర్భంగా డైట్ సీనియర్ అధ్యాపకులు ప్రభాకర్ జ్యోతి ప్రజ్వలనతో పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా కళాఉత్సవ్ నిర్వాహక డైట్ అధ్యాపకులు నిర్మల, సునీత లు పోటీలో పాల్గొన్న విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సృజనాత్మకతను, నైపుణ్యాల ప్రతిభను వెలికి తీసి ప్రోత్సహించడానికి ప్రతి ఏటా జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి లో ప్రభుత్వం “కళా ఉత్సవ్” పోటీలు నిర్వహిస్తోందన్నారు. గ్రామీణ ప్రాంత నేపథ్యం కలిగిన విద్యార్థులు జానపద,సంగీత,నాటక, ఏకపాత్రాభినయం పోటీల్లో చక్కటి ప్రదర్శనలు ప్రదర్శించడం పట్ల విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. జిల్లాలోని వివిధ పాఠశాలల నుండి 8 అంశాల్లో విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డైట్ అధ్యాపకులు శ్రీనివాసులు రెడ్డి,దేవప్రసాద్, మహమ్మద్ రఫీ,నాగరాజు నాయక్, అనిత, మోడల్ స్కూల్ మాజీ హెచ్ఎం

గాజుల.నాగేశ్వరరావు వివిధ పాఠశాలల నుండి ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు, చాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు.విజేతలకు సర్టిఫికెట్లు, బహుమతులు ప్రధానం చేశారు.

ఘనంగా పఠాన్ ఫరీద్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వైసీపీ నాయకుడు పఠాన్ ఫరీద్ జన్మదిన వేడుకలు సోమవారం శ్రీకాళహస్తిలో ఘనంగా నిర్వహించారు. పఠాన్ ఫరీద్ తన జన్మదినం పురస్కరించుకుని సరస్వతి బాయ్ పురపాలక పాఠశాలలో విద్యార్థులకు నోట్స్, పెన్నులు, పెన్సిళ్లు, విద్యా సామగ్రిని అందజేశారు. అదేవిధంగా విద్యార్థులతో కలిసి పుట్టినరోజు సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పఠాన్ ఫరీద్ మాట్లాడుతూ... తన పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తనవంతు సేవా కార్యక్రమంగా విద్యార్థులకు విద్యాసామగ్రిని అందజేశానన్నారు. ఈ పాఠశాలలో విద్యార్థులకు ఎటువంటి ఆర్థిక సహాయం కావాలన్నా తాను అందజేస్తానన్నారు. ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు వేడుకలను ఆడంబారాలుగా కాకుండా అతి స్వల్పంగా నిర్వహించుకొని పేదలకు తమ వంతు సహాయ సేవలు అందజేయాలని ఆయన కోరారు.

శుకబ్రహ్మాశ్రమలో కార్తీక వన భోజనం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని శుకబ్రహ్మాశ్రమంలో సోమవారం కార్తీక వనభోజనం ఏర్పాటు చేశారు. కార్తీకమాసం చివరి సోమవారం పురస్కరించుకుని శుకబ్రహ్మాశ్రమంలో మొదట రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యాప్రకాశానందగిరి స్వామితతో పాటు భక్తులు, పట్టణ ప్రముఖులు విచ్చేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. భక్తి, జ్ఞాన, వైరాగ్యాలాను పొందారు. భక్తులు విశేషంగా పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. నెల్లి చెట్టు క్రింద వన భోజనం స్వీకరించారు. భక్తులు విద్యా స్వరూపానంద గిరి స్వామి ఆశీస్సులు అందుకున్నారు.

స్పందనకు 383 అర్జీలు

విశాలాంధ్ర-చిత్తూరు : స్పందనలో వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఇంఛార్జి జిల్లా కలెక్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు ప్రతి సోమవారం చిత్తూరు జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే స్పందనలో ఇంఛార్జి జిల్లా కలెక్టర్ పి. శ్రీనివాసులు, ఇంఛార్జి డి ఆర్ ఓ శివయ్య, ట్రైనీ డిప్యూటీకలెక్టర్ లక్ష్మి ప్రసన్న జిల్లా నలుమూలల నుండి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. మొత్తం383 అర్జీలు అందాయి. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు ఇంఛార్జి జిల్లా కలెక్టర్ కు తమ వినతులను అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందన కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీల మీద తరచూ సమీక్షిస్తున్నారని, జిల్లా అధికారులు వచ్చిన అర్జీల మీద సత్వరం చర్యలుగైకొని పరిష్కరించాల్సిందిగా జిల్లా అధికారులను ఇంఛార్జికలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

గౌరీ హాస్పిటల్స్‌లో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: నారాయణ వనం మండలంలోని కొండల చెరువు తొర్రూరు నేషనూరు కళ్యాణపురం చుట్టుపక్కల గ్రామస్తులు ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఉచిత వైద్య శిబిరం అన్న గౌరీ హాస్పిటల్ వారు ఆధ్వర్యంలో సంబంధమైన వ్యాధులకు చికిత్స అందించడం జరుగును ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్న గౌరీ హాస్పిటల్ మేనేజర్ ప్రదీప్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మంగళవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒక గంట వరకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు జరుగును కొండల చెరువు తొర్రూరు కళ్యాణపురం గ్రామస్తులకు శుభవార్త ప్రధానంగా ఎముకలు ముక్కు గొంతు చెవి శాస్త్ర చికిత్స స్త్రీలు వ్యాధులు చర్మ వ్యాధి ఏమైనా వ్యాధులకు చికిత్స అందించడం జరుగును సంప్రదించిన ఫోన్ నెంబర్లు 08577-263400.9014542357

ఏపీఎం గా జమున రాణి బాధ్యతలు స్వీకారం

విశాలాంధ్ర -బాలాయపల్లి: బాలాయపల్లి వైస్సార్ కేపీ ఇంచార్జ్ ఏపీఎం గా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె వెంకటగిరి ఏపీఎం గా పనిచేస్తుండగా ఇప్పుడు బాలాయపల్లి అదనపు బాధ్యతలు అప్పగించారు. అనంతరం మాట్లాడిన ఆమె తన మీద నమ్మకం తో బాధ్యతలు అప్పచెప్పిన తిరుపతి పీడీకి ధన్యవాదాలు తెలిపారు. తన బాధ్యత సక్రమంగా నిర్వర్తిస్తానన్నారు

దేవాలయానికి వెళుతూ భక్తురాలు మృతి

విశాలాంధ్ర -చౌడేపల్లి: ఓం శక్తి మాలను ధరించి అమ్మవారిని దర్శనం చేసుకునేందుకు వెళుతూ ఓ మహిళ మార్గమధ్యంలో మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది వివరాల్లోకి వెళితే మండలంలోని గడ్డం వారి పల్లి పంచాయతీ బ త్తలాపురం కు చెందిన మాయా దేవి (39) ఓం శక్తి మాలను ధరించింది ఈ క్రమంలో సోమవారం తెల్లవారుజామున దీక్ష విరమణ కోసం తమిళనాడులోని మేలు మలత్తూర్ కు బస్సులో బయలుదేరారు అయితే బస్సులో ఉన్న మాయాదేవి చౌడేపల్లి పట్టణం దాటగానే ఉన్నట్టుండు కిందికి పడిపోయింది గుర్తించిన ప్రయాణికులు ఆమెను లేపే ప్రయత్నం చేయగా అప్పటికే మృతి చెందింది దీంతో బత్త లాపురంలో విషాద ఛాయలు అలుముకున్నాయి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు గుండెపోటు వల్లనే మృతి చెందినట్లు తెలుస్తోంది

కనకదాస విగ్రహాన్ని అవిష్కరించనున్న మంత్రి

విశాలాంధ్ర - కుప్పం : కుప్పం ఏరియా ఆసుపత్రి ఎదుట కనకదాస విగ్రహాన్ని ఈ నెల 24 వ తేదీన ఆవిష్కరించనున్నట్లు ఎమ్మెల్సీ భరత్ తెలిపారు. విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పాల్గొంటారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురబ కులస్తులు అందరూ హాజరయ్యి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. పార్టీలకు అతీతంగా అందరూ పాల్గోవాలని అన్నారు. కుప్పం నియోజకవర్గం లో కురబ కులస్థులకు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి ఆశీస్సులతో నేను ఎప్పుడూ అండగా వుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో కురబ సంఘ నాయకులు జయ్యప్ప , మునిరత్నం గౌడు , సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

పులివర్తి నానిని ఆదరించండి...

2024 ఎన్నికలలో ఎమ్మెల్యే గా గెలిపించండి

ఉద్యోగాలు రావాలంటే 'వైసీపీ'ని ఇంటికి సాగనంపాలి

- మహిళా నేత పులివర్తి సుధారెడ్డి.

విశాలాంధ్ర - చంద్రగిరి : పులివర్తి నానిని ఆదరించి 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించాలని తెలుగుదేశం పార్టీ మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి కోరారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న బాధలు తీరాలంటే తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టాలని తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి కోరారు. “మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని” “బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ” కార్యక్రమంలో భాగంగా సోమవారం చంద్రగిరి పట్టణంలోని శ్రీ మూలస్థానమ్మ గుడి వీధి, దిగువ వీధిలో “మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని” “బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ” కార్యక్రమంలో బాగంగా పులివర్తి సుధా రెడ్డి పర్యటించారు. ముందుగా టిడిపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు అభిమానులు పులివర్తి సుధా రెడ్డికి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మండల నాయకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పులివర్తి సుధారెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ పాలనలో నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేద మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఏ ఒక్క వర్గం సంతృప్తిగా లేదని స్పష్టం చేశారు. ధరలు తగ్గావన్నా సుపరిపాలన కావాలన్నా 2024లో వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలన్నారు. 2019లో ఓటమి పాలైనా నిత్యం ప్రజల్లోనే ఉంటూ ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్న తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని”ని గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సుధారెడ్డి అన్నారు. ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధికి అర్థం చెపుతారని ధీమా వ్యక్తం చేశారు. అవినీతి పాలనతో చంద్రగిరి అన్ని విధాలా నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2024లో చంద్రగిరి కోటపై పసుపు జెండా ఎగరడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, జడ్పీటిసి మాజీ సభ్యులు వీరంగా రమేష్ రెడ్డి, సక్కూరు ధనంజయ రెడ్డి, ఎల్లప్ప రెడ్డి, తులసిస్వర్ రెడ్డి, నాయుడమ్మ,జనసేన తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పాల్గొన్నారు.

విద్యారంగ పరిరక్షణకై పోరాడుదాం:ఎస్ఎఫ్ఐ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకై విద్యార్థులుగా మనమే నడుంకట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భగత్ రవి పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి పట్టణంలోని పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో సోమవారం ఎస్ఎఫ్ఐ డివిజన్ మహాసభ జరిగింది. ఈ మహాసభనుద్దేశించి రవి మాట్లాడుతూ నూతన విద్యా విధానం వల్ల అనేకమంది బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు చదువు దూరం అవుతోందన్నారు. రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్లు సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. నాడు-నేడు అంటూ ప్రభుత్వం ఊకదంపుడు ఉపన్యాసాలు చేయడం తప్ప పట్టించుకున్న పాపాన పోలేదని మండిపడ్డారు. హాస్టళ్లలో కనీసం తినడానికి నాణ్యమైన ఆహారం అందించడం లేదన్నారు. అరకొర వసతులతో విద్యార్థులు అవస్థలుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తిలో ప్రభుత్వ విద్యా సంస్థలలో అనేక సమస్యలు ఉన్నాయని... బస్సు సౌకర్యం లేక చిన్నారులు 3 కి. మీ నడుచుకొని వెళ్లే

పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. దేవస్థానం బస్సులను విద్యార్థులకు సేవలు అందించే అవకాశం ఉన్నా అధికారులు ఆ దిశగా ఆలోచన చేయడం లేదన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తితో మహాసభల వేదికగా ప్రభుత్వ విద్య, విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్ ఉద్యమాలకు నాంది పలుకుతున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లయ్య, వ్యవసాయ సంఘం నాయకులు గురువయ్య, గంధం మణి, హరీష్, మోహన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులను ఆదుకోవాలి : జనసేన

విశాలాంధ్ర - గూడూరు : మిచౌంగ్ తుఫాను వరద బాధితులను త్వరతగతిన ఆదుకోవాలని ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు కోరారు. సోమవారం ఆయన జన సైనికులతో కలిసి గూడూరు, చిల్లకూరు మండలాల్లో పర్యటించారు. గూడూరు మండలం పోటుపాలెం, పురిటి పాలెం గ్రామాలలో, చిల్లకూరు మండలం లింగవరం అద్దేపల్లి, తీగపాలెం, మోమిడి పంచాయ తీలో వరద బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత పది రోజులుగా పల్లెవనిదిబ్బ, తీగపాలెం, గోనుగుంట గ్రామాల్లో కరెంట్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నా ఇప్పటివరకు అధికారులెవ్వరు రాలేదని గ్రామస్తులు చెప్పార న్నారు. అధికారులు స్పందించి త్వరగా విద్యుత్ సౌకర్యాన్ని క్రమంబద్ధికరి ంచాలని డిమాండ్ చేశారు. అలాగే మం డలంలో మిచంగ్ తుఫాను వల్ల నష్టపోయిన అక్వా, శనగ రైతులను, రైతుల ను ఆదుకోవాలని కోరారు. పోటు పోటుపాలెం గ్రామానికి వెళ్లే రోడ్డులో కల్వర్టు కూలిపోవడంతో గ్రామస్థులు వరగలి రోడ్డు నుంచి రావాల్సిరావడంతో దూరం పెరిగి ఇబ్బందులు పడుతు న్నారన్నారు. యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఇంగిలాల కార్తీక్, ఆకుల సుధీర్, కొండూరు మహేష్, విజయ్, శ్రీనాథ్, సాయి పాల్గొన్నారు.

మా సమస్యలు పరిష్కరించండి ప్లీజ్

పాలకులు, అధికారులకు పోటుపాళెం గ్రామస్తుల వేడుకోలు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు మండలం పోటుపాళెం గ్రామం మిచౌంగ్ తుఫానుతో సమస్యల సుడిగుండంలో చిక్కుకుంది. గ్రామానికి వెళ్ళే ప్రధాన రహదారిపై గతంలో నిర్మించిన తూము కుంగిపోయి రోడ్డుకు గండి పడటంతో రాక పోకలు స్థంభించాయి. వరగలి క్రాస్ రోడ్డు వైపుగా నాలుగు కిలోమీటర్లు చుట్టు తిరిగి రావాల్సి ఉండటంతో వాహన చోదకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో మంచినీటి ట్యాంక్ వద్ద మోటార్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో తాగునిటి సమస్య ఏర్పడింది. పాలకులు, అధికారులు స్పందించి గ్రామానికి రాకపోకలు పునరుద్ధరించాలని, విద్యుత్ సమస్యను పరిష్కరించాలని పోటుపాళెం గ్రామస్తులు వేడుకొంటున్నారు. ఆ దిశగా పాలకులు, అధికారులు స్పందించాల్సి ఉంది.

వైకాపా యువత జిల్లా ఉపాధ్యక్షుడిగా యస్. మోహన్ బాబు

విశాలాంధ్ర - కుప్పం : రాష్ట్ర వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఆశీస్సులతో, రాష్ట్ర వై.యస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పెద్ది రెడ్డి రామ చంద్రారెడ్డి ఆదేశాలతో చిత్తూరు పార్లమెంటు సభ్యులు యన్.రెడ్డెప్ప సూచనల మేరకు వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ చిత్తూరు జిల్లా యువత ఉపాధ్య క్షుడిగా యస్. మోహన్ బాబు ను నియామకం చేసినట్లు జిల్లా వైకాపా అధ్యక్షుడు ఎమ్మెల్సీ భరత్ తెలిపారు. ఎమ్మెల్సీ భరత్ నియామక పత్రాన్ని యస్. మోహన్ బాబు కు అందజేసారు.

నేడు ఎస్వీయూ తెలుగు విభాగంలో ధర్మనిధి ఉపన్యాస కార్యక్రమం

విశాలాంధ్ర - తిరుపతి :శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖలో మంగళవారం ధర్మనిధి ఉపన్యాస కార్యక్రమం నిర్వహించనున్నారు. వర్సిటీ సెనేట్ హాల్లో ఇంచార్జ్ వీసీ ఆచార్య జీఎం సుందరవల్లి చేతులమీదుగా ఉదయం 10:30 గంటలకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. తెలుగు సాహిత్య , సాంస్కృతిక సంఘం- మెట్రోపోలిటన్ న్యూయార్క్ వారి పేరుతో ఈ ధర్మనిధి ఉపన్యాస కార్యక్రమం జరగనుంది.సంస్కృతి ప్రసార మాధ్యమంగా జానపద విజ్ఞానం అంశంపై హైదరా బాదులోని శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం విశ్రాంతాచార్యులు ఎన్. భక్తవత్సల రెడ్డి ప్రసంగిస్తారు. విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు, సాహిత్యాభిమానులు ఈ కార్యక్ర మంలో పాల్గొనాలని ఎస్వీయూ తెలుగు విభాగాధిపతి ఆచార్య ఆర్. రాజేశ్వరమ్మ కోరారు.

డిసెంబరు 17 నుండి 2024 జనవరి 14వ తేదీ వరకు
తిరుమల శ్రీ పెద్ద జీయ్యర్ స్వామి మఠంలో తిరుప్పాపై పారాయణం

విశాలాంధ్ర- తిరుమల కల్చరల్: తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి మాసోత్సవాల్లో అత్యంత ముఖ్యమైనదిగా భావించే ధనుర్మాసం సందర్భంగా డిసెంబరు 17 నుండి 2024 జనవరి 14వ తేదీ వరకు శ్రీ పెద్ద జీయ్యర్ స్వామి మఠంలో తిరుప్పావై పారాయణం చేయనున్నారు.తిరుమల శ్రీవారి ఆలయం ఎదురుగా ఉన్న శ్రీ పెరియకోయిల్ కేల్వి అప్పన్ శ్రీ శఠగోప రామానుజ పెద్దజీయర్‌స్వామి మఠంలో నెల రోజుల పాటు ఉదయం 7 నుండి 8 గంటల వరకు తిరుప్పావై పాశురాలను పారాయణం చేస్తారు. ఈ పారాయణ కార్యక్రమాన్ని శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది.విశిష్టాద్వైత సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన భగవద్ రామానుజాచార్యుల కాలంలో తిరుమలలో పెద్దజీయర్ మఠం ఏర్పాటైంది. శ్రీవారి ఆలయంలో వైఖానస ఆగమం ప్రకారం శ్రీ రామానుజాచార్యులు ప్రవేశపెట్టిన కైంకర్యాలు, క్రతువులు ఇప్పటికీ కొనసాగుతు న్నాయి. శ్రీ రామానుజాచార్యుల పరంపరలో వస్తున్న జీయర్‌స్వాములు తిరుమల శ్రీవారి ఆలయ కైంకర్యాలు, సేవలు, ఉత్సవాలను పర్యవేక్షిస్తున్నారు.

లోక నాయకుడిగా లోకేష్

-డా.జి.దశరధాచారి, రాష్ట్ర కార్యదర్శి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత నాలుగున్నర సంవత్సరాల క్రితం అధికారం చేపట్టిన నాటి నుండి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న నియంతృత్వ పోకడలతో తమ ధన, మాన ప్రాణాలను పోగొట్టుకున్న బాధితుల కు బాసటగా నిలవాలన్న సంకల్పంతో యువగళం పేరుతో సుదీర్ఘ పాదయాత్రకు శ్రీకారం చుట్టిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లోక నాయకుడిగా అవత రించాడని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి పేర్కొన్నా రు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో యువత, రైతులు ఎదుర్కొంటున్న సమ స్యలను తెలుసుకుంటూ, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, ప్రజలను చైతన్యవంతులను చేస్తూ నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్ర మూడు వేల కిలోమీటర్లు దాటిన సందర్భాన్ని పురస్కరించుకొని ఈరోజు స్థానిక జయరాం రావు వీధిలోని శ్రీశ్రీశ్రీ జగజ్జననీ గంగాదేవికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకు న్నారు.మోసపూరిత వాగ్దానాలతో అటు రైతాంగాన్ని ఇటు యువతను బలవన్మరణాల వైపు తీసుకెళుతున్న జగన్మోహన్ రెడ్డి వికృత చేష్టలకు చరమగీతం పాడి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకా నికి బంగారు భవిష్యత్తు కల్పించాలన్న ధృఢ సంకల్పంతో నారా లోకేష్ ఆధ్వర్యంలో జరుగుతున్న యువగళం పాదయాత్ర జన గళాన్ని కలుపుకొని మరింతగా ముందుకు వెళ్ళాలని తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగు దేశంపార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి,మైనారిటీ విభాగం తిరుపతి పార్లమెంటు ప్రధాన కార్యదర్శి షేక్ జిలానీ, తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, బిసి విభాగం శ్రీకాళ హస్తి నియో జకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ డి.వి.నారా యణ, మాజీ వైస్ ఛైర్మన్ షేక్ ఖాదర్ బాషా, పసుపులేటి శంకరయ్య, పూల శేఖర్, కార్యదర్శి శివ కుమార్, మహమ్మద్ రఫీ, గంగనపల్లి రమేష్ , చెం బేటి బాలయ్య, మైనారిటీ నాయకులు షేక్ మహ్మద్ రఫీ, షేక్. సులేమాన్, సుధాకర్, శివ, మొదలైన వారు పాల్గొన్నారు.

నాదెండ్ల అరెస్టను తీవ్రంగా ఖండిస్తున్నాం

విశాలాంధ్ర - కుప్పం : నాదెండ్ల మనోహర్ ని అప్రజాస్వా మికంగా టైకూన్ జంక్షన్ కు వెళ్ళకుండ నోవోటల్ హెూటల్లో నిర్భంధించి అరెస్టు చేసారని, మనోహర్ తోపాటు, ఇతర నేతల అరెస్టును తీవ్రం గా ఖండిస్తున్నామని, ఇది వైజాగ్ పోలీసు యొక్క అప్రజాస్వామిక, అనైతిక చర్య అని కుప్పం నియోజకవర్గం నుండి జనసేన పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాము అని జనసేన పార్టీ సమన్వయకర్త డా. నరేష్ అన్నారు. ఈ అరాచక పాలన అతి త్వరలోనే అంతం కావడం తథ్యం అని అలాగే పార్టీ అధినేత పవన్ కల్యాణ్ హెచ్చరిం చినట్టు అందరినీ విడుదల చెయ్యకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కో వాల్సి వస్తుంది అని తెలిపారు అని కుప్పం నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త డా. నరేష్ తెలియచేశారు. ఈ పత్రికా మిత్రుల సమావేశం అధిక సంఖ్యలో జనసైనికులు పాల్గొన్నారు.

కమ్మవారిపాళెం గ్రామంలో తుఫాను సహాయకచర్యలు

విశాలాంధ్ర-చిల్లకూరు: కమ్మవారిపాళెం గ్రామ సర్పంచ్ చిట్టేటి నారాయణ ఆధ్వర్యంలో, తుఫాను మరియు భారీ వర్షాలకు ఇబ్బందులు పాలైన ఎస్సీ మరియు ఎస్టీ కుటుంబాల వారికి , ప్రభుత్వం పరంగా ప్రతి కుటుంబానికి 25 కేజీల బియ్యం, ఆలు గడ్డలు, ఎర్రగడ్డలు, కందిపప్పు మరియు వంటనూనె ప్రతి వస్తువు కేజీ చొప్పున పంపిణీ చేశారు. సర్పంచ్ నారాయణ మాట్లాడుతూ, ప్రియతమ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పేదల పక్షపాతి అని , యంయల్ ఏ వెలగపల్లి వరప్రసాద్ రావు ప్రత్యేక క్రుషితో తుఫాను సాయం అందచేయడం జరిగింది అన్నారు. ఉన్నతాది కారుల సహకారంతో, తుఫాను సహాయ కచ ర్యలు వేగవంతం చేయడం జరిగిందని తెలిపారు. భాదితు లందరికీ సాయం అంద చేసేందుకు తన వంతు ప్రయత్నాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. విఆర్వో విద్యావతి,విఆర్ఏబల్లివిజయమ్మ పాల్గొన్నారు.

గుడిసి బండలో జోరుగా బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ

విశాలాంధ్ర - పుంగనూరు: మండలంలోని గుడిసి బండ పంచా యతీ పరిధిలో నియోజవర్గ టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రోజున పార్టీ నాయకులు కార్యకర్తలు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది అందులో భాగంగా కరపత్రాలను ఇంటింటా పంచుతూ తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు గత టిడిపి ప్రభుత్వం హయాంలోనే అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అన్యాయం అన్నారు అంతేగాక నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్మెంట్ చేసి వారందరికీ ఉద్యోగాలు వచ్చే విధంగా తెలుగుదేశం పార్టీ కృషి చేయడం జరిగిందన్నారు ప్రజల సంక్షేమం కోసం నిత్యము పాటుపడే తెలుగు దేశం పార్టీకి 2024 ఎన్నికల్లో ప్రజలు అండగా నిలబడాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సివి రెడ్డి కుమార్ రెడ్డి అప్ప యాదవ్ రమణ యాదవ్ వెంకటరమణ ప్రసాద్ స్వామి నాగరాజా జనసేన నాయకులు జిల్లా ప్రోగ్రాం కమిటీ చైతన్య రాయల్ పాముల హరి తదితరులు పాల్గొన్నారు.

విధినిర్వహణలో అలసత్వం వీడాలి

రైతులకు తక్షణమే నష్టపరిహారం ఇవ్వాలి: మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-చిల్లకూరు: గూడూరు మాజీ యంయల్ ఏ మరియు గూడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి పాశిం సునీల్ కుమార్ నాయకత్వం లో , మండల పార్టీ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి , చిరంజీవి ల ఆధ్వర్యంలో సోమవారం టిడిపి నేతల బ్రుందం తుఫాను, భారీ వర్షాలతో భారీగా నష్టపో యిన నిమ్మ , మిరప ,అరటి , వేరుశెనగ మరియు వరి నారుమ డులు దెబ్బ తిన్న రైతులను కలసి వివరాలు తెలుసుకున్నారు. కడివేడు , తిమ్మనగారిపాళెం , కలవకొండ , మోమిడి , వరగలి, వేళ్ళపాళెం మరియు పల్లమాల గ్రామాలలో పర్యటించారు. పూర్తి స్థాయిలో విద్యుత్ సరఫరా వ్యవస్థ పునరుద్ధరణ పనులు పూర్తి కాలేదని గ్రామాలలో గుర్తించారు. అదికారులు అలసత్వం వీడి తుఫాను సహాయక చర్యలు వేగవంతం చేయాలని కోరారు. వరి నారుమడులు , ఉద్యానవన పంటలైన నిమ్మ , అరటి మరియు వేరుశనగ ,మిరప , మినుము తదితర పంటల నష్టాలను సర్వే చేసి ,నష్టపోయిన రైతులకు పరిహారం వెంటనే అందచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రతెలుగుదేశం పార్టీ మహిళాకార్యదర్శి గుండాల లీలావతి, నియోజకవర్గ మహిళా నేతలు దాసరి శైలజ , నేలటూరు సుప్రజ , మండల సీనియర్ నాయకులు కడివేడు భాస్కర్ రెడ్డి, మాజీ యంపిటిసి అన్నం మునిశేఖర్ గౌడ్, వల్లిపేడు నాగరాజు, మాజీ సర్పంచి మూగ శంకరయ్య,మేకల కుమార్, యేరూరు పూడిపర్తి ప్రవీణ్ రెడ్డి, తిమ్మనగారిపాళెం క్రిష్ణారెడ్డి, మోమిడి వెంకటక్రిష్ణయ్య, షేక్ జాకిర్ తదితరులు పాల్గొన్నారు.

స్పందన సమస్యలన్నీ పరిష్కారం కావల్సిందే: కమిషనర్

విశాలాంధ్ర - తిరుపతి: తమ సమస్యల పరిష్కారానికి ప్రజలు డయల్ యువర్ కమిషనర్, స్పందన కార్యక్రమాల్లో ఇచ్చే అన్ని పిర్యాధులకు తగిన పరిష్కారం చూపించాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఆదేశాలు జారీ చేసారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం డయల్ యువర్ కమిషనర్, అర్జీలు స్వీకరించే స్పందన కార్యక్రమంలో కమిషనర్ హరిత అర్జీలను స్వీకరించి సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసారు. సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి 17, స్పందన కార్యక్రమానికి 40 పిర్యాధులు, అర్జీలు వచ్చాయి. ముఖ్యమైన పిర్యాధుల్లో నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ పోన్ ద్వారా పిర్యాధు చేస్తూ ఎస్.టి.వి నగర్లో యు.డి.ఎస్ బ్లాక్ అయ్యి ప్రజలకి ఇబ్బందిగా వుందని, తమ 14 వ డివిజన్లోని అభివృద్ధి పనులపై గతంలోనే తెలిపామని, వాటిని చేపట్టవల్సిందిగా కోరారు. అదేవిధంగా స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు, 25వ డివిజన్ కార్పొరేటర్ నరసింహాచారి స్పందనలో వినతి పత్రం సమర్పిస్తూ గాంధీరోడ్డు, పూల అంగళ్ళు వద్ద హథీరాంజీ మఠానికి సంబంధించిన చిన్న చిన్న అంగళ్ళల్లో 50 ఎన్నో సంవత్సరాల నుండి షాపులు నిర్వహించుకుం ట్టున్నారని, శిధిలావస్థ పేరిట వారిని ఖాళీ చేయాలని మఠం అధికారులు ఆదేశాలు జారీ చేస్తున్నారని, పరిశీలించి తగు మరమ్మత్తులు చేసుకొని అక్కడే షాపులు నిర్వహించుకుంటామని, కార్పొరేషన్ అధికారులు సాయం చేయాలన్నారు. నగరపాలక సంస్థ కో ఆప్షన్ సభ్యులు ఇమామ్ సాహేబ్ ఆద్వర్యంలో వినతిపత్రం సమర్పిస్తూ గాలివీధిలో పాడైపోయిన కాలువలను నిర్మించాలన్నారు. తిమ్మినా యుడు పాలెంలో తెలుగుగంగ నీరు కలుషితంగా వస్తున్నదని, ప్రకాశం మున్సిపల్ పార్కులో జిమ్ పరికరాలన్ని పాడైపోయినాయి మార్చవలసిందిగా, రాజన్న పార్కు వద్ద కుక్కల సమస్య అధికంగా ఉన్నదని, పాత మున్సిపల్ కార్యాలయం వెనుక టెంకాయలు వ్యాపారం చేస్తూ పగిలన టెంకాయలు అక్కడే పారేయడం వల్ల దోమల సంఖ్య పెరగడం, దుర్వాసన వస్తుందని, సరస్వతి నగర్లో రోడ్డును ఆక్రమించి బాత్రూములు కట్టారని, కొన్ని ఏరియాల్లో డ్రైనేజి సమస్యలపై వచ్చిన పిర్యాధులు, అర్జీలపై కమిషనర్ హరిత స్పందిస్తూ సంబంధిత అధికారులు సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసారు. ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీర్ వెంకట్రామిరెడ్డి, రెవెన్యూ అధికారి సేతుమాధవ్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, డిప్యూటీ సిటీ ప్లానర్ శ్రీనివాసులు రెడ్డి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ బాలసుబ్రమణ్యం, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర రెడ్డి, మేనేజర్ చిట్టిబాబు, సూపర్డెంట్లు, డిఈలు, ఆర్.ఐలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలలో రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం

విశాలాంధ్ర -వరదయ్య పాలెం :తిరపతి జిల్లా వరదయ్యపాలెం మండలం గోవర్ధన పురం పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న ముద్దు కృష్ణ 400 మీటర్ హార్డిల్స్ విభా గంలో రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం సాధించారు. ఈనెల 9,10, 11 తేదీలలో తిరుపతిలో జరిగిన 42వ రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని ఈ విజయం సాధిం చారు. అదేవిధంగా 5 కిలోమీటర్ల పరు గు పందెం మరియు హైజంప్, 4ఐ100 మీటర్ లో మూడవ స్థానలలో విచ్చేసి జాతీయస్థాయికి ఎన్నుకోవడం జరిగింది. వచ్చేనెల మహారాష్ట్ర, నాసిక్‌లలో జరిగే జాతీయస్థాయి 400 మీటర్ హార్డిల్స్ పరువు పందెం లో ఈయన పాల్గొంటు న్నారు. రాష్ట్రస్థా యిలో తిరుపతి జిల్లాను ఛాంపియన్గా నిలబె ట్టడం లో ముద్దు కృష్ణ కీలక పాత్ర పోషించారు అనడంలో సందేహం లేదు.

ఆదాయపరంగా నెం.1 స్థానంలో సత్యవేడు అటవీ అభివృద్ధి సంస్థ

రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ నైనార్ శ్రీనివాసులు

విశాలాంధ్ర- సత్యవేడు:సత్యవేడు అటవీ అభివృద్ధి సంస్థ ఆదాయపరంగా నెంబర్వన్ స్థానంలో ఉన్నట్టు రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ నైనార్ శ్రీనివాసులు చెప్పారు .సోమ వారం ఆయన సత్యవేడు అటవీ అభివృద్ధి సంస్థ కార్యకలాపాలను పరిశీలిం చారు.ఈ సందర్భంగా ఏపీ ఎఫ్డిసి డైరెక్టర్ నైనార్ శ్రీనివాసులు మీడియాతో మాట్లాడు తూ అటవీ అభివృద్ధి సంస్థలో పనిచేస్తున్న సిబ్బంది సంక్షే మంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందన్నారు.దీంతోపాటు సిబ్బంది కొరతను తీర్చ దానికి అవసరమైన చర్యలు చేపట్టడంలో దీనిపై బోర్డు సమావేశంలో ప్రస్తావిస్తా నన్నారు.అటవీ అభివృద్ధి సంస్థ ఇంకా ఆదాయం పెరిగేటట్లు అందుకు తగ్గ ప్రతిపాదనలు పంపితే పరిశీలించడం జరుగుతుందన్నారు.అంతకుముసుపు అటవీ అభివృద్ధి సంస్థ డివిజన్ మేనేజర్ బ్రహ్మయ్య తో కలిసి డైరెక్టర్ శ్రీనివాసులు అటవీ అభివృద్ధి సంస్థ ప్రాంగణంలో గతంలో మూసివేసిన నర్సరీ ఛాంబర్సులను పరిశీలించారు.దీన్ని మళ్ళీ తెరిపించడానికి సాధ్యాసాధ్యాలను పరిశీలించి నివేదిక పంపాలని ఈ సందర్భంగా డివిజనల్ మేనేజర్ బ్రహ్మయ్యను కోరారు.దీంతోపాటు పచ్చదనం పెంపుదల,నర్సరీ నిర్వహణ, యూకలిప్టస్ మొక్కల పెంపకం తదితర వాటిపై పలు సూచనలు ఇచ్చారు.

శ్రీ తాతయ్యగుంట గంగమ్మ దేవాలయ

పనులను వేగవంతం చేయాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - తిరుపతి: తిరుపతి శ్రీ తాతయ్యగుంట గంగమ్మ దేవాలయ అధునీకరణ పనులను వేగవంతం చేయాలని టీటీడీ ఛైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేనివిధంగా చర్యలు చేపట్టాలన్నారు. తొలుత గంగమ్మతల్లిని భూమన కరుణాకర రెడ్డి దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఛైర్మన్ కట్టా గోపి యాదవ్, ఈవో మమత స్వాగతం పలికి, దర్శన ఏర్పాట్లు చేపట్టారు. అర్చకులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ శిరీష, నాయకులు దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, దొడ్డారెడ్డి శంకర్ రెడ్డి, దొడ్డారెడ్డి ముని శేఖర్ రెడ్డి, తొండమనాటి వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

సీఎం ఇచ్చిన హామీ నెరవేర్చాలి

విశాలాంధ్ర - తిరుపతి: అగ్రి గోల్డ్ కస్టమర్స్,ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు నియోజకవర్గాల వారీగా 4 నుంచి 11 వరకు తలపెట్టిన అగ్రిగోల్డ్ భాధితుల "సత్యాగ్రహ దీక్షలలో భాగంగా సోమవారం తిరుపతి నియోజక వర్గ పరిధిలో అర్బన్ కార్యాలయం నందు జరిగినది, ఈ కార్యక్రమం జిల్లా అధ్యక్షులు బెల్లం కొండ శ్రీనివాస్ అధ్యక్ష తన ఉదయం 10, గంటల నుండి సాయంత్రం 5, గంటల వరకు జరిగినది, ఈ కార్యక్రమం లో అగ్రిగోల్డ్ భాదితులు సిపిఐ నాయకులు పాల్గొని విజయవంతం చేసారు,అధ్యక్షులు బెల్లం కొండ శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం ఇచ్చిన హామీ మేరకు మాగోడు వినడానికి కూడా టైమ్ లేదు, మా నిరాహార శిబిరానికి వచ్చి బలవంతంగా నిమ్మరసం ఇప్పించి మొహం చాటేశారన్నారు, మాసమస్య పరిస్కారం చేసే వరకు మా పోరాటాన్ని ఉదృతం చేస్తామన్నారు,ముంగిలిట్టు చంద్రగిరి తిరుపతి జిల్లాలో వేసి యుండు గణేష్ వనం వెంచర్ 400, ప్లాట్స్ ఉన్నాయి, మాప్లాట్స్ మాకు రిజిస్ట్రేషన్ చేయమని కోరుతూ కోర్టు నందు వాజ్యం నడుస్తున్నది, 20000, వేలమంది ప్లాట్స్ కొన్నవారు, రిజిస్ట్రేషన్ కొరకు ఎదురచుస్తున్నారు, అన్నిప్లాట్స్ రిజిస్ట్రేషన్ అయితే సుమారు 750, కోట్ల రూపాయలు సమాకూరుతాయి, కోర్ట్ ద్వారా అత్యవసర భాధితులను ఆడుకోవాడానికి ఉపయోగ పడుతుంది, ప్రభుత్వం వెంటనే స్పందించి పరిస్కారం చేయాలని డిమాండ్ చేశారు.

వైసీపీని ఆదరిద్దాం జగనన్నను ముఖ్యమంత్రినీ చేసుకుందాం

---- మున్సిపల్ చైర్మన్ హలీం భాష ----

విశాలాంధ్ర పుంగనూరు:-పట్టణంలోని 11వ సచివాలయ పరిధిలో ఉన్న బీడీ కాలనీ రామ్ నగర్ ప్రాంతంలో సోమవారం రోజున మున్సిపల్ చైర్మన్ హలీం భాష నేతృత్వంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని వాడవాడలా నిర్వహించడం జరిగింది ప్రజలతో మమేకం అవుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించడం జరిగింది మరల రాష్ట్రానికి జగనన్న అవసరం ఉందనే అంశాన్ని వాడవాడల ప్రజలకు వివరించడం జరిగింది ఈ సందర్భంగా చైర్మన్ హలీం భాష మాట్లాడుతూ వైయస్సార్ పార్టీని ఆదరిద్దాం మరల జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునివ్వడం జరిగింది జగనన్న వస్తేనే రాష్ట్రం దేశంలోని ప్రథమ స్థానంలో నిలవడం జరుగుతుందని అందుకు నిదర్శనం ఏ రాష్ట్రంలో లేనన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు మన రాష్ట్రంలో అమలు కావడం జరిగిందన్నారు బిడి కాలనీ రాంనగర్ ప్రాంతంలో రాష్ట్ర మంత్రివర్యులు పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు వాళ్ళిద్దరికీ రాబోయే 2024 ఎన్నికల్లో ఈ ప్రాంతంలో ప్రజలంతా ఏకపక్షంగా ఓట్లు వేయాలని కోరుతున్నామన్నారు కార్యక్రమంలో పట్టణ సచివాలయ కన్వీనర్ వరదారెడ్డి పట్టణ అధ్యక్షులు గంగారపు జయరాం నాయకులు శ్రీనివాసులు కౌన్సిలర్లు జేపీసీ నరసింహులు వైస్ చైర్మన్లు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచుల హక్కుల కాలరాయడం దారుణం

----- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ -----

విశాలాంధ్ర - గూడూరు : ప్రజల చేత ఎన్నుకోబడిన సర్పంచుల హక్కులను వైకాపా ప్రభుత్వం కాలరాసిందని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ విమర్శించారు. గూడూరు రెండోపట్టణ పరిధిలోని కల్యాణ మండపంలో జరిగిన సర్పంచుల శంఖారావం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.గ్రామాల అభివృద్ధికి నిధుల కేటాయింపు, ప్రజా ప్రతినిధులుగా గుర్తింపు లేదన్నారు. దేశ రాజకీయ వ్యవస్థలో చెక్ పవర్ కలిగిన పదవి సర్పంచి పదవేనని తెలిపారు. అలాంటి సర్పంచుల హక్కులను వైకాపా ప్రభుత్వం కాలరాస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం పంచాయతీల అభివృద్ధి కోసం ఇచ్చిన నిధులను కూడా వైకాపా ప్రభుత్వం వాడుకుంటూ సర్పంచులను ఉత్సవ విగ్రహాలుగా మార్చారని ఆరోపించారు. గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని సర్పంచులుగా పోటీ చేసి గెలుపొందిన వారికి నిరాశే మిగిలిందన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి సర్పంచులు డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సర్పంచులు, టిడిపి నాయకులు బిల్లు చెంచురామయ్య, రాష్ట్ర మహిళా కార్యదర్శి గుండాల లీలావతి, మట్టం శ్రావణి, భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వర్లురాజు, కోటేశ్వరరావు, పులిమి శ్రీనివాసులు, ఎండీ. అబ్దుల్ రహీం, ఇజ్రాయెల్ కుమార్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తికి ఆర్పీఎస్జీ సాఫ్ట్ వేర్ కంపెనీ

----- హామీ ఇచ్చిన సంజయ్ గోయింకా -----

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజవర్గం రేణిగుంట ఇండస్ట్రియల్ కారిడార్ లో ప్రముఖ ఆర్పీఎస్జీ సాఫ్ట్ వేర్ కంపెనీని తీసుకురానున్నట్లు ఆ కంపెనీ అధినేత, వ్యాపార దిగ్గజం సంజయ్ గోయింకా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికి హామీ ఇచ్చారు. సంజయ్ గోయంకా సోమవారం ముక్కంటిని దర్శించుకునేందుకు శ్రీకాళహస్తికి విచ్చేశారు. ఆయనకు దర్శన ఏర్పాట్లు చేసిన ఎమ్మెల్యే శ్రీకాళహస్తి ప్రాంతంలో ఆర్పీఎస్జీ సాఫ్ట్ వేర్ కంపెనీని ఏర్పాటు చేస్తే, స్థానికంగా ఉన్న ఎంతోమంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరుకుతాయని... ఆ దిశగా ఆలోచన చేయాలంటూ సంజయ్ గోయంకా ముందు ప్రతిపాదించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన గోయింకా త్వరలోనే ఆర్పీఎస్జీ ప్రతినిధులనుపంపి కంపెనీఏర్పాటుకు సన్నాహాలుచేస్తామనిహామీ ఇచ్చారు.